జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 284 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి

- స్వర్ణాంధ్ర విజన్-2047లక్ష్యం
- వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి
- రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు
- స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు
- అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుంది



**అమరావతి**

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇచ్చి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు సూచించారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమం. అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలి. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన - మిగతా3లో



# ‘లడ్డూ’ వివాదంలో అందుకే అరెస్టులు

**వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**‘తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు**

**రాజకీయంగా లబ్ధి పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు.**

**లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు**

**తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది.**

**గుంటూరు**

తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం(ఫిబ్రవరి10) అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. ‘తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు - మిగతా3లో

# 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు

**జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది**

**వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయి**

- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్
- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న
- లాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు




**న్యూఢిల్లీ**

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ముందు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ ఇవాళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ - మిగతా3లో



# ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యా**

**చిలుకూరు అర్చకుడిపై దాడి.. పవన్ కల్యాణ్ సీరియస్**

**రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలి**

**అమరావతి**

చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో

## అమెరికా బాటలోనే బ్రిటన్



- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు!
- బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది
- వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడి
- వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలు



## ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్

- 300 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

- ఇలా రాజీనామా చేశారో లేదో.. మళ్లీ జత కట్టేశారు..!
- ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది.
- మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ..
- బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు



# అమెరికా బాటలోనే బ్రిటన్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూకే హోమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. “నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి” అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ



వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్

**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోని అతిపెద్ద అధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటైన మహా కుంభమేళాకు వెళుతున్నారా? అయితే జాగ్రత్త. కుంభమేళా ముగింపు తేదీ గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఫలితంగా కుంభమేళా జరిగే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

శనివారం నుంచి లక్షల వాహనాలు ప్రయాగరాజ్ వైపు మళ్లాయి. దీంతో భక్తులు త్రివేణి సంగమ్ (గంగ, యమునా, సరస్వతి నదుల సంగమం) వద్ద పవిత్ర స్నానమాచరించేందుకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. రోజుల సమయం పట్టనున్నడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ప్రయాగరాజ్ సంగమ్ రైల్వే స్టేషన్‌ను అధికారులు శుక్రవారం వరకు మూసివేశారు.

హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు.



యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్ చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆధిత్యనాథ్ సర్కార్‌పై సమాజవాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆకలి,దాహంతో ఇబ్బంది పడుతున్న భక్తులను మనవత్వంతో చూడాలి. సామాన్య భక్తులు మనుషులే కదా? వారికి కనీస సదుపాయాలు కల్పించారా? అని ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కుంభమేళా ఏర్పాట్లపై అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు. ప్రయాగరాజ్‌లో ట్రాఫిక్ పరిస్థితి గురించి హైలైట్ చేస్తూ.. భక్తుల కోసం అత్యవసర ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాగరాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు,వారణాసి మార్గంలో 12 నుండి 15 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఉంది. ట్రాఫిక్ జామ్ వల్ల జనజీవనం స్తంభించింది. అందుకే ఉత్తర ప్రదేశ్‌లో వాహనాలకు టోల్ ఛార్జీల నుంచి విముక్తి కల్పించాలి. తద్వారా ప్రయాణ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌ను తగ్గించవచ్చు. సినిమాల్లా వినోదానికి కూడా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను వసూలు చేయనప్పుడు, వాహనాలకు టోల్ ఫ్రీ ఎందుకు చేయలేరు? అని పునరుద్ఘాటించారు.

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

**ఇంఫాల్:** మణిపూర్ సీఎంగా బీరెన్ సింగ్ ఇలా రాజీనామా చేశారో లేదో.. ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది. మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ.. బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న హింసాకాండలో భాగంగా బీజేపీకి దూరంగా ఉంటోంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతోనే బీరెన్ సింగ్‌కు తమ మద్దతును ఉపసంహరించుకుంది ఎన్పీపీ. బీరెన్ నాయకత్వంలో మణిపూర్ అల్లర్లు చెలరేగినట్లు ఎన్పీపీ భావించింది. ఈ నేపథ్యంలో బీరెన్‌కు మద్దతును బహిరంగంగానే ఉపసంహరించుకుంది ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలమైనందున బీరెన్ రాజీనామా నిన్న( ఆదివారం) చేయక తప్పలేదు.

ఈరోజు(సోమవారం) బీజేపీతో జత కట్టేందుకు ఎన్పీపీ రెడీ అయ్యింది. తాము ఎన్డీఏలో భాగమేనని,కేవలం బీరెన్ సింగ్ నాయకత్వాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్పీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నూరల్ హసన్ ఓ ప్రకటన విడుదల చేశారు.మణిపూర్‌లో తిరిగి శాంతి నెలకొనడానికి ‘బీరెన్ సింగ్ రాజీనామా అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. మేము ఎప్పుడూ ఎన్డీఏలో భాగమే. బీజేపీతో కలిసి పనిచేస్తాం. మళ్లీమణిపూర్‌ను గాడిలో పెడతాం’ అని అన్నారు. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే వై కేమచంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీఎం ఎవరు అనే దానిపై హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పార్టీ సభ్యులంతా తప్పకుండా బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ప్రధానంగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న వైరం కాస్తా పెద్దదై అల్లర్లు చెలరేగాయన్నారు. మొయితీ తెగ, కుకీ తెగల మధ్య వైరం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందన్నారు.



**కుకీలు ఉగ్రవాదులంటూ..**

2022లో మణిపూర్‌లో జరిగిన ఎన్నికల్లో సీఎంగా బీరెన్ సింగ్‌నే బీజేపీ అధిష్ఠానం తిరిగి నియమించిన సంగతి తెలిసిందే. అయితే 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరెన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ%-%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. ‘ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ’ అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు.

కానీ సీఎం హోదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఇరవై నెలల నుంచి మహోగ్రంగా మండుతున్న మణిపూర్‌లో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అయినా అల్లర్లు అనేవి ఓ కొలిక్కి రాకపోవడంతో పాటు ఎన్పీపీ కూడా పట్టుబట్టుకుని కూర్చోని ఉండటంతో బీరెన్ రాజీనామా చేయకతప్పలేదు.

## యమునా శాపం తగిలింది.. అతిషితో ఎల్జీ



**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎవరూ కారణాలు వెతుక్కోరు. ఓటమి పాలైనప్పుడు మాత్రం అనేక కారణాలు తెరపైకి వస్తాయి. పదేళ్లకు పైగా అప్రతిహతంగా హస్తినను పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. ‘యమునా’ నది శాపం వల్లే ‘ఆప్’ ఓటమి పాలైనట్టు ఢిల్లీ మాజీ సీఎం అతిషితో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీఎం అతిషి తన రాజీనామాను సమర్పించేందుకు ఎల్జీని కలిశారు. ఈ సమయంలో ఎల్జీ అతిషితో మాట్లాడుతూ, యమునా నదిని శుభ్రపరచే ప్రాజెక్టును నిలిపివేయమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత ఇద్దరం కలిశామని, అప్పుడు యమునా శాపం గురించి ఆయనను హెచ్చరించారని, తన మాటను పెడచెవిన పెట్టారని అతిషితో సక్సేనా చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యమునా నది శాపం గురించి కేజ్రీవాల్‌ను సక్సేనా హెచ్చరించినట్టు చెబుతున్న విషయం రెండేళ్ల క్రితం నాటిది. యమునా నది పునరుజ్జీవనానికి ఎల్జీ పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీని 2023 జనవరిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇందుకు తొలుత ఆప్ ప్రభుత్వం సహకరించింది. యమునా నది ఆక్రమణల తొలగించడం,11 కిలోమీటర్ల మేర శుభ్రం చేయడ జరిగింది. అయితే ఆ తర్వాత క్రమంలో ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంకోర్టులో ఆప్ ప్రభుత్వం సవాలు చేసింది. దీంతో ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రస్తుతం రెండేళ్లుగా ఆ స్టే కొనసాగుతోంది. ఎల్జీ పర్యవేక్షణలో పనులు జరిగితే తమ ప్రభుత్వానికి క్రెడిట్ రాదనే అభిప్రాయంతోనే ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందనే అపప్రదను మూటకట్టుకుంది. సుప్రీంకోర్టు రూలింగ్ తర్వాత ఒక సందర్భంలో కేజ్రీవాల్ కలిసినప్పుడు యమునా నది శాపం పెడుతుందని ఆయనను ఎల్జీ హెచ్చిరించినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశలో యమునా నదీ జలాల అంశం కూడా తెరపైకి వచ్చింది. ‘యమున’లో విషం కలుస్తోందంటూ హర్యానా ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టడం, ఇది పెద్ద వివాదానికి దారితీయడం, ఆయన వ్యాఖ్యలపై హర్యానా ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం జరిగింది. యమునా జలాల శుద్ధీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయామని కేజ్రీవాల్ చివరకు ఒప్పుకుంటూనే, మరోసారి అధికారమిస్తే మాట నిలుపుకొంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ...అప్పటికే యమునా జలాల విషయంలో జరిగిన డ్యామేజీ ‘ఆప్’ను ఎన్నికల ఫలితాల్లో గట్టిగా దెబ్బతీసిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఇది సమాజం.. తలదించుకునే పనులు చేయకండి: సీఎం ఫడ్నవీస్ వార్నింగ్



**ముంబై :** భారత్‌లో ప్రముఖ యూట్యూబర్, బీర్ బైసెప్స్‌గా పాపులర్ అయిన కంటెంట్ క్రియేటర్ రణవీర్ అలహాబాదియాకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరికలు జారీ చేశారు. ఏమైనా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇది సమాజం.. తలదించుకునేలా వ్యవహరించకండి అని సీఎం ఫడ్నవీస్ హెచ్చరించారు. ఇంతకి ఏం జరిగిందంటే? ఇండియాస్ గాట్ టాలెంట్‌లో యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా నోరు జారారు. దీంతో అలహాబాదియాపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇండియాస్ గాట్ టాలెంట్‌లో రణ్‌వీర్ అలహాబాదియా ఓ కంటెస్ట్‌తో రాయలేని భాషలో ఓ జోకు వేశాడు. ఆ జోక్‌తో అలహాబాదియాతో సహా పక్కనే ఉన్న గెస్ట్‌లు, న్యాయనిర్ణేతలు సైతం పగలబడి నవ్వారు. ఆ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కామెంట్స్ చెలరేగింది. పలువురు న్యాయవాదులు సైతం అలహాబాదియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలహాబాదియా చేసిన కామెంట్స్‌పై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు.‘ అలహాబాదియా చేసిన కామెంట్స్ గురించి నాకు సమాచారం అందింది. అయితే నేను ఆ వీడియోను చూడలేదు. చాలా అసభ్యకరంగా మాట్లాడారని, అలా మాట్లాడటం తప్పే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. కానీ మనం ఇతరుల స్వేచ్ఛను హరించకూడదు. ప్రతి ఒక్కరికీ పరిమితులు ఉంటాయి. ఎవరైనా వాటిని దాటితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది’ అని స్పష్టం చేశారు.

**అభ్యంతరకర వ్యాఖ్యలు.. యూట్యూబర్ క్షమాపణలు**

ఓ షోలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలు తెలిపాడు. నెట్టింట పెద్దఎత్తున విమర్శలు రావడంతోపాటు ముంబయిలో పోలీసు కేసు నమోదు చేశారు. హద్దులు దాటినవారిపై చర్యలు తప్పవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ హెచ్చరించిన క్రమంలో రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలకు చెప్పక తప్పలేదు.

## కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే ఆన్‌లైన్ టిక్కెట్స్ ఎందుకు ఎక్కువ రేటు.. మంత్రి క్లారిటీ



దేశంలో రైల్వే టికెట్ బుకింగ్ ప్రక్రియ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. గతంలో ప్రయాణికులు టికెట్లను కౌంటర్ వద్ద పోటీపడి నిలబడి, కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం మాత్రం డిజిటల్ వ్యవస్థ పెరగడంతో ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. అయితే ఈ కొత్త ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా కౌంటర్ టిక్కెట్లతో పోల్చితే కొంచెం ఖరీదైనవిగా మారాయని, అనేక మంది ప్రయాణికులు అనుకుంటున్నారు.

**ఎందుకు ఖరీదైనవి**

కౌంటర్ ద్వారా టికెట్ తీసుకున్న ప్రయాణికులు, ఆన్‌లైన్ టిక్కెట్ల ఎక్కువ ధరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సంజయ్ రౌత్ (శివసేన) రాజ్యసభలో ప్రస్తావించారు. ఆయన ఆన్‌లైన్ టిక్కెట్లు, కౌంటర్ టిక్కెట్ల కంటే ఎక్కువ ధరలు ఎందుకు ఉంటున్నాయని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. ఆన్‌లైన్ టిక్కెట్లు (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) ద్వారా మాత్రమే బుక్ చేయవచ్చు. ఇది ఒక అధికారిక వెబ్‌సైట్, యాప్. ఇది టికెట్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కానీ ఈ సౌకర్యాన్ని అందించడానికి చాలా ఖర్చులు చేస్తుంది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, వెబ్‌సైట్ నిర్వహణ, సర్వర్ విస్తరణ, సెక్యూరిటీ మెజర్లు ఇలా ఎన్నో ఖర్చులు ఉంటాయి.

# 'లడ్డూ' వివాదంలో అందుకే అరెస్టులు

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది. ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నారు'అని అంబటి రాంబాబు అన్నారు.

తిరుమల లడ్డూ వ్యవహారం నుంచి బయటపడటానికి బాబు యత్నిస్తున్నారు

అంబటి రాంబాబు ఇంకా ఏమన్నారంటే..

చంద్రబాబు నాయుడు అత్యంత దుర్మార్గుడు నీచుడు

పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నాడు

నిబంధనల ప్రకారం వెనుక్కు పంపించిన నెయ్యి పైన అరెస్టులు జరుగుతున్నాయి

చంద్రబాబు నాయుడు చెప్పినట్టు ఎక్కడా స్వామివారి




ప్రసాదాలలో కల్తీ జరగలేదు

చంద్రబాబు నాయుడు ఆరోపణలపై విచారణ జరుగుతోంది

2014 నుంచి 19 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 15 సార్లు నెయ్యి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని వెనక్కి పంపారు వైఎస్ జగన్ ప్రభుత్వంలో నిబంధనల ప్రకారం 18సార్లు నెయ్యి వెనుక్కు పంపారు చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి ఇరుక్కుపోయాడు కాబట్టే ఇప్పుడు అరెస్టులు జరుగుతున్నాయి

స్వామివారి ప్రసాదంపైన జరగని విషయాన్ని జరిగినట్టు ప్రచారం చేసి చంద్రబాబు నాయుడు ఇరుక్కుపోయాడు

లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని విష ప్రచారం చేస్తే పవన్ కళ్యాణ్ మెట్లు తుడిచి హంగామా చేశాడు

వాడని నెయ్యిని వాడినట్టు వాటిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు చంద్రబాబు నాయుడు ప్రచారం చేశాడు

తిరుమల నెయ్యి కల్తీ అయిందన్న ఆరోపణలు ఆధారాలు లేవు

చంద్రబాబు పాలనలోనే ఏఆర్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెయ్యి పంపిణీ చేసింది

చిరంజీవి రాజకీయాలకు పనికొచ్చే వ్యక్తి కాదు

ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో కలిపినట్లే జనసేనను బీజేపీలో కలుపుతారా

చిరంజీవి మాటలు వింటే అదే అర్థమవుతోంది

ప్రజారాజ్యం రూపాంతం చెంది జనసేన అయిందన్న చిరంజీవి మాటల వెనుక బీజేపీలో జనసేనను కలుపుతారు

# 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు

-మొదటిపేజీ తరువాయి

అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు.

అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు.

జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.

మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# ప్రతి ఒక్కరికి డిజీ లాకర్

విజయవాడ : డిజిటల్ సేవలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కేంద్రీకృత డేటా సిస్టమ్ ద్వారా పౌరులకు అత్యుత్తమమైన సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ లోనే ముఖ్యమైన డాక్యుమెంట్లను పొందేలా చర్యలు తీసుకుంటోంది. మరిన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు డేటా వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు అనుబంధంగా మరిన్ని సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ ఫోన్లలోనే ముఖ్యమైన పత్రాలను పొందేలా సరికొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమైన ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పించాలని యోచిస్తోంది. ఇందుకోసం అన్ని విభాగాలను ఒకే వేదికపై తీసుకువచ్చేలా కేంద్రీకృత డేటా వ్యవస్థను రూపొందించేలా కసరత్తు మొదలుపెట్టింది. విద్యార్హతలు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో సహా అన్ని డాక్యుమెంట్లను మొబైల్ ఫోన్ లోనే అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఓ ప్రకటనలో తెలిపారు."సమీప భవిష్యత్తులో పౌరులు తమకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బదులుగా, వారి డాక్యుమెంట్లన్నీ వారి మొబైల్ ఫోన్లలో డిజిటల్ రూపంలో లభిస్తాయి" అని కాటమనేని చెప్పారురాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)? ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను ఏకీకృతం చేయడానికి పెద్ద "డేటా లేక్" ను ఏర్పాటు చేస్తోందని కాటమనేని భాస్కర్ చెప్పారు. "ప్రస్తుతం ప్రభుత్వంలో కేంద్రీకృత డేటా వ్యవస్థ



లేదు. అనేక శాఖల వద్ద డేటా ఉన్నప్పటికీ? అది ఇంకా ఏకీకృతం కాలేదు" అని ఆయన పేర్కొన్నారు. పౌరులకు వివిధ సేవలను అందించడంలో మొదటి దశలో? ప్రభుత్వం ఇటీవల మెటా సహాయంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 163 సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో పౌరులకు అవసరమైన అన్ని సేవలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారానే అందుబాటులోకి వస్తాయని భాస్కర్ వివరించారు. తదుపరి దశలో పౌరులు వారి ధృవీకరణ పత్రాలను డిజిలాకర్లలో భద్రపరిచే సదుపాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భాస్కర్ తెలిపారు. డాక్యుమెంట్లను పొందడానికి వారు వాట్సాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చన్నారు. సురక్షితంగా వీటిని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి? శాఖల మధ్య వేగవంతమైన డేటా ఇంటిగ్రేషన్ కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వాట్సాప్ ద్వారా పౌరులకు మూడు ప్రధాన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. ప్రతి శాఖకు రెండు రోజుల్లో చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీవో)ను నియమించాలని ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ఆర్టీజీఎస్ డేటా లేక్ ద్వారా శాఖల వారీగా డేటాను పంచుకునే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

విశాఖపట్టణం : ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి.. రోజు రోజుకు పెరుగుతోంది. అయితే రాజకీయ పార్టీలు డైరెక్ట్‌గా పోటీ చేయటం లేదు. కానీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయి. అధికార టీడీపీ, బీజేపీలు అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, వైసీపీ, జనసేన మాత్రం ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడంతో.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ వేడి మొదలైంది. ఈ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో.. టీడీపీ, బీజేపీ చెరో అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి పార్టీలన్నీ రఘువర్మకు మద్దతుగా ఉన్నాయని ఆయన మీడియాకు తెలిపారు. ఆయనను గెలుపించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటనకు విరుద్ధంగా.. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మరో అభ్యర్థికి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పీఆర్‌టీయూకు చెందిన గాదె శ్రీనివాసులనాయుడుకు బీజేపీ మద్దతు ప్రకటించింది. మాధవ్ ఒక అడుగు ముందుకేసి.. ఉపాధ్యాయ సంఘాల నేతలతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తమ మద్దతు గాదె శ్రీనివాసులనాయుడికే ఉంటుందని తేల్చి చెప్పారు. ఆయన విజయానికి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీల మద్దతు ఉందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటించడాన్ని మాధవ్ ఖండించారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో కూటమిలో ఎమ్మెల్సీ ఎన్నికలు చిచ్చు పెట్టాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టీడీపీ, బీజేపీ తలోదారి ఎంచుకోవడంతో ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో జనసేన ఉందని రాజకీయ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష వైసీపీ ఎవరికి మద్దతు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ పార్టీ ప్రత్యక్షంగాని, పరోక్షంగా ఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించలేదు. వైసీపీ ఎవరికీ ప్రత్యక్షంగా ప్రకటించకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పరోక్షంగా ఎవరికో ఒకరికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నాయి

## బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు.

అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.

## ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## దేశంలోనే అతి పెద్ద స్కామ్ మార్గదర్శి స్కామ్: మిథున్ రెడ్డి

**మార్గదర్శి స్కామ్ పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్న మిథున్ రెడ్డి**

**రూ. 2,600 కోట్లు డిపాజిట్లుగా సేకరించారన్న వైసీపీ ఎంపీ**

**ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు చేశారని వ్యాఖ్య**

మార్గదర్శి చిట్ ఫండ్స్ పై చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో జరిగిన స్కామ్ లలో మార్గదర్శి స్కామ్ అతి పెద్దదని చెప్పారు. లోక్ సభలో బడ్జెట్ పై చర్చలో భాగంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంత పెద్ద స్కామ్ జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మిథున్ రెడ్డి అన్నారు. మార్గదర్శి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రూ. 2,600 కోట్లు డిపాజిట్లుగా సేకరిస్తే... ఈడీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా మార్గదర్శి వసూళ్లు చేసిందని చెప్పారు. డిపాజిటర్లకు న్యాయం జరగాలని అన్నారు. విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించవద్దని విన్నవించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వాల్తేర్ డివిజన్ ను విశాఖ జోన్ లోనే ఉంచాలని కోరారు.

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ.. ఎందుకంటే..?

విజయవాడ : కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు.ల వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## కిరణ్ రాయల్ కు జనసేన షాక్

తిరుపతి : తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ పై గత కొన్ని రోజులుగా పలు ఆరోపణలు వచ్చాయి. కిరణ్ రాయల్ పై వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో జనసేన అధిష్టానం స్పందించింది. ఈ ఆరోపణలపై క్షుణ్ణమైన విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు కిరణ్ రాయల్ ను పార్టీ కార్యక్రమాల నుంచి దూరం ఉండాలని జనసేన పార్టీ ఆదేశించింది. కొన్ని రోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో చోటు చేసుకున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అందువల్ల పార్టీ ఆదేశాలు వెలువడే వరకు జనసేన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలని, సమాజానికి ప్రయోజనంలేని వ్యక్తిగతమైన విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలు, నాయకులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. గతంలో వైసీపీ నేత రోజా ఫిర్యాదుతో కేసులు పెట్టి తనను అరెస్టు చేసి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు. ఆ ఫోన్లలో ఉన్న సమాచారాన్ని చోరీ చేశారని, ఆ డేటాతో ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి భయపడేది లేదని కిరణ్ రాయల్ అన్నారు. తిరుపతిలో జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఇంటి వద్ద వైసీపీ మహిళా విభాగం ఆందోళన చేసింది. కిరణ్ రాయల్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ల జీవితాలతో పరాచకాలు ఆడుతున్న కిరణ్ రాయల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## సంపాదకీయం

# నిర్బంధ తరలింపు దేశానికి మచ్చ!

దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే 'ప్రవాసీ భారతీయ దివస్' కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు 'భారత దేశ దూతలు' అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు.యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్ట్యాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: 'కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్షం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు. బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.' ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళ్లు, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి.జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది. ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చునే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. 'మదుపు ద్వారా' నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే 'ప్రపంచ పౌరుల సంస్థ'గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది.అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను 'తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు' అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 –23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. 'శ్వేతజాతి అమెరికన్' జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ 'అక్రమ' వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? 'అవకాశవాద భూమి'కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్ఆర్ఐ, రిసి సునాక్‌లు, సత్యనాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి?

# మానవవాద సిద్ధాంతకర్త



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యం లో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్రయించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న



డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రులైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్థులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

# పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి







**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఒకటో తారీకు నుండి పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని మరియు రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చు కుండ ప్రస్తుతం ఉన్న చోటనే ఉంచాలని గుంటకల్ సబ్ రిజిస్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలకు అధిక భారాన్ని మోపినట్టు అయింది ఇప్పటికే పెరిగిన నిత్యసదరులు విద్యుత్ చార్జీలు మొదలగు వాటిపైన వేసిన భారాలను మోయలేక మోస్తున్న తరుణంలో మరీ ఇప్పుడు ఈ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోంది .వేల కుటుంబాలు రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి జీవిస్తున్న పరిస్థితి ఉంది ఇప్పుడు ఈ ధరలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యవస్థ కుప్పకూలిన పరిస్థితి కనిపిస్తా ఉంది ఒక చిన్న ప్లాట్ కొనాలనుకున్న పేద మధ్యతరగతి ఆశలు అడియాశలుగా మిగిలిపోతున్నాయి కాబట్టి పేద మధ్యతరగతి ప్రజల పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ కోరుతోంది అలాగే గుంతకల్ పట్టణంలో ఉన్న ప్రస్తుత రిజిస్టర్ కార్యాలయాన్ని వేరే చోటుకు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారు ఇప్పుడు ఉన్నచోట అయితే టూ టౌన్ పోలీస్ స్టేషన్. ప్రొబిషన్ పోలీస్ స్టేషన్ దగ్గర్లోనే ఉన్నాయి ఏవైనా సంఘటనలు జరిగినా వెంటనే రక్షణ కల్పించే అవకాశాలు ఉన్న ప్రదేశం అలాగే ట్రాఫిక్ సమస్య లేదు రాకపోకలకు ఇబ్బంది ఏమి లేదు వాహనాలు నిలుపుకోవడానికి విశాలమైన స్థలం ఉన్నది అలాగే రైటర్స్ కు వారు ఏర్పాటు చేసుకున్న గదులు ఉన్నాయి అన్ని సౌకర్యంగా ఉన్న ఈ కార్యా లయాన్ని వేరే చోటుకు మార్చుకూడదని సంబంధిత అధికారుల వారిని కోరడమైనది ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రాము నాయక్, షబ్బీర్, అబ్దుల్లా,షాష, సూరి, రాము, మబ్బుల్, నాగరాజు, బాలునాయక్, వెంకటేష్, రాజు, బుజ్జి, వీరేష్. తదితరులు పాల్గొన్నారు నమస్కారములతో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మారుతి ప్రసాద్ పట్టణ పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో



**అనంతపురం జిల్లా ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ లగినేని విశ్వేశ్వర** 02/10/2025 బుక్కరాయసముద్రం తాసిల్దార్ ఆఫీస్ లో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి కి వినతి పత్రం అందజేశారు బుక్కరాయసముద్రం మండల పరిధిలోని సిపిఐ కాలనీలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు సిపిఐ నాయకులు సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ చొరవ తీసుకోవాలని అన్నారు మండల కార్యదర్శి కే మర్రి స్వామి మాట్లాడుతూ ఏబీ బర్ధన్ కాలనీలో కరెంట్ సమస్య కరెంటు పోల్ వేయాలని కోరారు అలాగే రోడ్డు సమస్యలను పరిష్కరించాలన్నారు సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు తిరుపతి నియోజకవర్గ రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ మండల కార్యవర్గ సభ్యులు హరికృష్ణ కర్ణ నాగేంద్ర మునీరు సుబహాన్ ఎల్ ఈశ్వర్ రాము వెంకట్ రాముడు సద్దాం ఆనంద్ బండల రామంజి చాంద్ నాగార్జున రాజు భాస్కర్ సురేష్ ఖలీల్ నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## మేస్త్రి దొడ్డప్ప ను విశిష్ట సేవ పురస్కారం తో సత్కరించిన ఆలయ నిర్వాహకులు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు సోమవారం ఉదయం కర్నూలు జిల్లా మద్దికేర గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయ ప్రసాద్ యాదవ్ నిర్వహించిన కార్యక్రమంలో గుంతకల్లు పట్టణానికి చెందిన మేస్త్రి దొడ్డప్ప ని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించడం జరిగింది ముఖ్య అతిథులుగా పాల్గొన్న మద్దికేర ఎమ్మార్వో హుస్సేన్ సాహెబ్ ఎంపీడీవో కొండయ్య మాట్లాడుతూ దొడ్డప్ప సేవలను కొనియాడారు ఆయన ఒక మేస్త్రిగా ఉంటూనే తన సంపాదనలో వచ్చిన దానిని పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో కొనసాగడం అభినందనీయం అన్నారు అనంతరం ఆయన ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ ఆపద్బాంధవ ట్రస్ట్ నిర్వాహకులు చొక్కా సునీల్ వివిధ రంగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఎఐటియుసి సమ్మె బాట





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్లు మున్సిపల్ నందు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల సమ్మెబాట. కార్మికులకు ఇంక్రిమెంట్ అరియర్స్ బిల్లు %ూు+% 6 సం?, 12 సం? 18 సం.ఎ, 24 సం.ఎ. 30 సం? %ూ=% బుక్కు చూసి మునిసిపల్ అధికారులే బిల్లులు తయారు చేసి మాకు 2 రోజుల్లో తెలపాలి. కాని మేము ప్రైవేట్ వ్యక్తుల ద్వారా బిల్లులు చేయించి ఇచ్చినా కూడా మూడు నెలలుగా జాప్యం చేస్తున్న మునిసిపల్ కమీషనర్. 60 సం?లు పూర్తయిన ఔట్సోర్సింగ్ కార్మికులు మరియు రిటైర్డ్ అయిన మరణించిన కార్మికుల వారి స్థానంలో వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తూ, గతంలో 6 మంది వర్కర్స్ను తీసుకోవడం కూడా జరిగింది. అదే విధంగా 2023-24 సం? నుండి రిటైర్ అయిన. మరణించిన ఆప్కాస్ కుటుంబాలలో ఒకరిని వెంటనే ఉద్యోగం కల్పించాలని తెలియజేస్తున్నాము.. కార్మికులకు ట్రెజరీ అయిన తరువాత జీతంలో మొదటగా కొంత అమౌంట్ %జూు% అని కొన్ని నెలలు జీతంలో పట్టినారు. ఆ అమౌంట్ ఎక్కడ ఉందో తెలపాలి.మా జీతాలలో ఏపీ జిఎల్ఐ కొంత అమౌంట్ పట్టుకున్నారు. కొంతమంది రిటైర్డ్ అయినవారికి బాండ్ రాలేదు. అమౌంట్ ఇవ్వలేదు. ఏపీ జి ఎల్ ఐ ఆఫీస్కు పోయి అడిగితే ఎప్పటి నుండి పెట్టినారు. వారి జీతాలు బుక్ ను చూసి బిల్లులు తయారు చేసి కమీషనర్ ద్వారా పంపించండి అన్నారు. కావున వెంటనే వారికి రావలసిన అమౌంట్ను తెప్పించాలి.కార్మికులకు ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ నెలకొన్న సమస్యలను మన్సిపల్ ఆఫీసు నుండే పరిష్కరించి వారికి రావలసిన బెనిఫిట్స్ను తెప్పించాలి. పర్మినెంట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సకాలంలో పనిముట్లు, తోపుడు బండ్లు, టబ్బులు వారలు. పొరకలు, అన్నీ సకాలంలో ఇవ్వాలి. పర్మినెంట్ కార్మికులకు గత 3 సం?లుగా బకాయి ఉన్న యూనిఫాం, చీరలు, కొబ్బరినూనె, సబ్బులు, పాదరక్షలు వెంటనే ఇవ్వాలి.రిటైర్ అయిన, మరణించిన పర్మినెంట్ కార్మికులకు డి.ఏ. అరియర్స్ 4 సం?లు అయినా ఈ. ఎల్. ఎన్కామెంట్ సరండర్ లీవ్ డబ్బును వెంటనే బిల్లులు తయారు చేసి ఇప్పించాలి.పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల 22.02.2025 తేది పైన ఎప్పుడైనా వివిధ రూపాలలో ఆందోళనలు చేసి, సమ్మెబాట చేపడతామని మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు నరసయ్య సిఐటియు అధ్యక్షులు జగదీష్ ఎస్ కే యం బాషా, రంగనాయకులు, రవి ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు కే నరసయ్య,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, 06 మద్యం సీసాల స్వాధీనం.



**పాలకొల్లు ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సోమవారం నిర్వహించిన దాడులలో కొడమంచిలిలో యస్ .వెంకట నారాయణ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 06 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, అక్రమంగా ఎవరు బెల్టుషాపులు నిర్వహించిన అటువంటి వారిని పకడ్బందీగా పక్కా ప్రణాళికతో పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని అన్నారు. ఈ దాడులలో ఎస్ఐ లు జి.రఘు, పి. మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాత్రి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: కసాపురం** శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని సర్వాంగంగా సుందరుడు సృష్టి లయకారుడు ఆది ఆదిదేవుడు అయిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని మొదటి రోజు ఆలయలో మొదటి వార్షికోత్సవ పురస్కరించుకొని అత్యంత సుందరంగా రమణీయంగా కనుల పండుగ పూల అలంకరణ విద్యుత్ కాంతలతో జరుగుతుందని తెలపడానికి సంతోషిస్తూ తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఆలయ కర్త ధర్మకర్త ఇంటి నుండి స్వామి అమ్మవార్లకు నూతన వస్త్ర సమర్పణలు పూర్ణకుంభ సమ్మేళనం సన్నాయి వాయిద్యాలతో దేవాలయమునకు విచ్చేసి విశేష పూజ కార్యక్రమాలు ప్రారంభించబడినది విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం అనంతరం అగ్ని ప్రతిష్ట విశేష మూల మంత్ర హవనం దాన్యాధివాసం జరిగినవి ఓ12.2.25 శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన హోమం మ.4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగును కావున భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుచున్నాము

## విద్యార్థులకు ఆల్బెండజాల్ మాత్రలు పంపిణీ



**పొందూరు , ఫిబ్రవరి 10 :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పొందూరు మండలం కొంచాడ ప్రాథమిక ఉన్నత పాఠశాల,మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల తో పాటు ప్రలు ప్రభుత్వ ఉన్నత , ప్రైవేట్ స్కూళ్లలో 1 సంవత్సరము నుండి 19 ఏళ్ల వయసు కలిగిన చిన్నారులకు ఆల్బండ జల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. కింతలి,తాడి వలస పిహెచ్సి పరిధిలో గల సిబ్బంది పాఠశాలలు పర్యటన చేసి నులిపురుగుల మందులు వాడకపోతే అనారోగ్య పరిస్థితులు ఏర్పడే పరిస్థితులపై అవగాహన కల్పించారు. నులి పురుగులతో మనిషి ఎదుగుదల ఉండదని , విద్యార్థి దశ నుండే సూచనల మేరకు నులిపురుగుల నివారణకు మందులను వాడాలన్నారు. పిల్లలు ఆటపాటల్లో భాగంగా వేళ్ళ గోలిలో మట్టితో పాటు టేపు వర్మ అనే ప్రోగ్రెటెడ్ మానవ శరీరంలో చిన్నప్రేగులకు తొలిచుకుని రక్తహీనతను తీసుకొస్తుందని వెల్లడించారు. వీటి కారణంగా పిల్లలు ఎదుగుదలకు అవరోధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం మన్మథ రావు , ఎంఈఓ 1 రాములు, ఎంఈఓ 2 పట్నాన రాజారావు, ప్రిన్సిపాల్ బొత్స ప్రసాద్ , తాడివలస కింతలి పీహెచ్సీ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, హెల్త్ వర్కర్లు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొని నులుపురుగుల దినోత్సవాలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో - ఎమ్మెల్యే సత్య ప్రభ

**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ ఎన్ రవి** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం సోమవారం ఏలూరులో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీయే కూటమి శ్రేణులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఎన్డీయే శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మందుల పంపిణీ.



**పాతపట్నం ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి న్యూస్** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబాయ్ గాంధి బాలిక విద్యాలయంలో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోన్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోజినీ, గంగువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ మనిషి జీర్ణాశయ గోడలను అంటుకొని నులి పురుగులు,కుంకి పురుగులు, ఏలిక పాములు,పరాన్న జీవులు ఉంటాయని,మనిషి భుజించిన ఆహారాన్ని ఈ పరాన్న జీవులు తిని ముఖ్యంగా పిల్లలను శారీరకంగా ఎదగాకుండా అనారోగ్యానికి గురిచేస్తాయని తెలిపారు. ఎంపిడిఒ పి.చంద్రకుమారి మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోన్ 400 ఎంజి మాత్రలను వేసుకోవడం ద్వారా నిర్మూలించవచ్చని విద్యార్థులు వ్యక్తిగతంగ పరిశుభ్రతను పాటించాలని భోజనానికి ముందు తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంతోషి,సచివాలయం3 ఎ.ఎన్ఎం .ఉపాధ్యాయ సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూరన్న నాయుడు కుటుంబానికి టిడిపి నేతల పరామర్శ





**జి సిగడాం,ఫిబ్రవరి 10 :** విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ అధికార ప్రతినిధి కంచారాన సూరన్న నాయుడు మాతృమూర్తి కంచరాన అమ్మాయమ్మ ఇటీవల స్వర్గస్తులైయ్యారు. ఈ విషయం తెలిసిన జి సిగడాం మండల పార్టీ అధ్యక్షులు కుమరాపు రవి, పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మెట్టవలస ఎంపీటీసీ బెవర జగన్ , రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ నక్క మురళీ , కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరి రావు , మక్క నారాయణ రావు ,సూరన్న నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు పలువురు సర్పంచులు , ఎంపిటిసిలు,కూటమి నాయకులు పరామర్శ లో పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రామచంద్ర ప్రభు ప్రోత్సాహం అభినందనీయం.





**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**

**శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ.**

**పాలకొల్లు. ఫిబ్రవరి 10. ప్రజా జ్యోతి. (కొట్టిరామం )** విద్యాభివృద్ధికి గుంటూరు తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు ఇస్తున్న ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లు శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక లైన్ కమ్యూనిటీ హాలు నందు ఆదివారం రాత్రి తులసి రామచంద్ర ప్రభు సమ భాగస్వామ్యం తో కాపు తెల్లగా బలిజ సామాజిక వర్గాలకు చెందిన 329 మంది పేద విద్యార్థులకు 12 లక్షల 90 వేల రూపాయలను ఉపకార వేతనాలుగా మంత్రి నిమ్మల రామానాయుడు తులసి రామచంద్ర ప్రభు డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమాజంలో విద్య ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత కలిగినదన్నారు. విద్యాభివృద్ధికి విద్యార్థులను ప్రోత్సహిస్తూ గత 15 ఏళ్లుగా పెద్ద మొత్తంలో తులసి రామచంద్ర ప్రభు ఆర్థిక సహకారం అందించడం ఆనందదాయకమన్నారు. ఉపకార వేతనాలు పొందుతున్న విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థాయికి చేరుకొని పదిమందికి సాయపడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరెన్నికగన్న టాటా గ్రూప్ సంస్థ అధినేత రతన్ టాటా కోట్లాదిమందికి ఉపాధితో పాటు సమాజానికి వివిధ రూపాలలో సేవనందించారని రతన్ టాటా రీతిలోనే తులసి రామచంద్ర ప్రభు ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఏటా కోట్లాది రూపాయలు విద్యార్థులకు ఉపకార వేతనాలుగా అందించడమే కాకుండా అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పెద్ద మొత్తంలో సమాజ అభివృద్ధికి విద్యాభివృద్ధికి వెచ్చించే తులసి రామచంద్ర ప్రభు వంటి వారు సమాజంలో అరుదుగా ఉంటారని మంత్రి కొనియాడారు. రామచంద్ర ప్రభు భాగస్వామ్యాన్ని సద్వినియోగం చేసుకొని కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం వచ్చే ఏడాది మరింత ఎక్కువ మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని మంత్రి రామానాయుడు సూచించారు. ఈ సందర్భంగా రామచంద్ర ప్రభు ను మంత్రి రామానాయుడు, డాక్టర్ సి హెచ్ సత్యనారాయణ మూర్తి సంయుక్తంగా సన్మానించారు కార్యక్రమానికి తొలుత శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి కాపు సంక్షేమ సంఘం కన్వీనర్ వంగ నరసింహారావు అధ్యక్షులు వహించగా ఉపకార వేతనాలకు ఆర్థిక సహకారం అందించిన దాతలకు డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి జ్ఞాపికలతో సత్కరించారు తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ సంక్షేమ సంఘానికి ఆర్థిక సహకారం అందించిన వారిని సత్కరించడం ప్రశాంతనీయమన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లను ఎక్కువగా ఉపయోగించకూడదని విద్యార్థులకు కావలసిన సబ్జెక్టు వరకు ఉపయోగించుకోవాలని సెల్ ఫోన్లతో సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకుని ఇంజనీర్లుగా డాక్టర్లుగా తయారు కావాలన్నారు. డాక్టర్ సి హెచ్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అవసరమైన మంచి మంచి పుస్తకాలు కొనాలని మంచి విజ్ఞానవంతులుగా తయారు కావాలన్నారు విద్యను ప్రోత్సహించడానికి ఎంతో మంది దాతలు ఉన్నారని పాలకొల్లు అక్షయపాత్ర వంటిదని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సూర్య మోహన్ రావు నరేష్ బాబు యర్రంశెట్టి వెంకటరత్నం ముచ్చర్ల సంజయ్ కొమ్ముల మురళీకృష్ణ మండెల రజిని గంటా శ్రీనివాస్ దాతలు లక్ష్మీనారాయణ పెనుమాక రామ్మోహనరావు జక్కంపూడి కుమార్ గుండుమోగులు వీరా స్వామి అడ్డాల ప్రసాద్ గుండా రామకృష్ణ కుంపట్ల రాజా బోణం సూరిబాబు చుండూరి శ్రీరంగనాయకులు కొట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం పీహెచ్సీ.గోవిందపురం.



శ్రీకాకుళం జిల్లా, వజ్ర కొత్తూరు మండలం, పీహెచ్సీ. గోవిందపురం:పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని, పీహెచ్సీ వైద్య అధికారులు డాక్టర్ వాహిని ప్రియాంక మరియు డాక్టర్ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పాత టెక్కలి జెడ్.పి.హెచ్. పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ ఆరోగ్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 2-19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు.పీహెచ్సీ పరిధిలో పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధి కంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు తాగాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎం.పి.హెచ్.ఈ.ఓ.సన్యాసిరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ దుంపల.మంగమ్మ, ఎం.ఎల్.హెచ్.పి.దివ్య,ఏఎన్ఎం.గౌరీ మరియు ఆశాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్టెమీతో గుండెకు రక్షణ.



**పోడూరు /ఆచంట.ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి న్యూస్.** ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రు 45 వేలు విలువైన టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందుబాటులో ఉందని దీనిని ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారి డి జితేంద్ర తెలిపారు. స్టెమి గుండెకు భరోసా కార్యక్రమం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం, గుండెలో దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను గుర్తించిన గంటలోపు సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోకి తీసుకువస్తే విలువైన ఇంజక్షన్ చేసి మనిషి ప్రాణాన్నికాపాడగలుగుతామని ఆయన వివరించారు. పై లక్షణాలు కలిగిన వారు 108కు ఫోన్ చేసిన సిబ్బంది వెంటనే వచ్చి సమీప ఆస్పత్రికి తీసుకు వస్తారని ఆయన వివరించారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేలమంది అభిమానులతో ఎమ్మెల్సీ అభ్యర్థి బత్తుల రాజశేఖర్ నామినేషన్



**గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ఏలూరులో వేలాదిమంది అభిమానులతో తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి అతిరథ మహారధులు పాల్గొన్నారు

## ముమ్మరంగా ఎం.ఎస్.ఎం.ఈ సర్వే

**గుర్తింపు కార్డులతో వ్యాపారులకు ప్రయోజనాలు**

**జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం**



**పొందూరు , ఫిబ్రవరి 10 :** ప్రభుత్వం పరిశ్రమల శాఖ , స్థానిక ప్రభుత్వ అధికారుల సహకారంతో నిర్వహిస్తున్న సూక్ష్మ , చిన్న , మద్య తరహా పరిశ్రమల సర్వే ద్వారా అందిస్తున్న గుర్తింపు కార్డులతో వ్యాపారులకు ప్రయోజనాలు చేకూరుతాయని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం అన్నారు. పొందూరు మండల కేంద్రంలో సోమవారం నాడు ముమ్మరంగా ఎం.ఎస్.ఎం.ఈ సర్వే చేపట్టారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన ,ఇతర విధానాలు అవలంభించేందుకు వ్యాపారులకు , చిన్న పరిశ్రమలకు , పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం విధానాలను దగ్గర చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్న వ్యాపారులు , చిన్న చిన్న హొటళ్ళు ,ఇతర పరిశ్రమలు ను ఈ సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిలా పరిశ్రమల శాఖ డీడీ ఉమా మహేశ్వరి , ఏ.డి రఘు నాడ్ , ఎంపిడిఓ ఎం.మన్మథ రావు , ఈ. ఓ మోహన్ బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ.



పోడూరు, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి న్యూస్. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వద్దిపర్రు చింతలగరువు లో మండల పరిషత్ పాఠశాలలోసోమవారం ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ యం సూర్య కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా ఉండుటకు వ్యక్తిగత,శారీరక పరిశుభ్రత పాటించాలని, చేతులను క్రమపద్ధతిలో శుభ్రం చేసుకునే విధానాన్ని విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం ఏ ఎన్ యం వి. మాలిని, ఆశ కార్యకర్త యం. నిర్మల కుమారి లు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.

# జిన్నూరులో సమస్యలు వెల్లువ.

**మంత్రి రామానాయుడు దృష్టికి సమస్యలు వినతి.**

పోడూరు, ఫిబ్రవరి, 10(ప్రజాజ్యోతి న్యూస్.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు సోమవారం రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాలను అందజేశారు. నరసాపురం - నిడదవోలు కాలవపై జిన్నూరు వద్ద గత 12 ఏళ్ల క్రితం చేపట్టిన వంతెన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయాయని దీంతో శిథిలావస్థలో ఉన్న పురాతనమైన పాత ఇరుకుగా ఉన్న వంతెనంపైనే భయభ్రాంతులు చెందుతూ ప్రయాణిస్తున్నామని మంత్రికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పాలకొల్లుకు సమీపంలో రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న జిన్నూర్ నుంచి పాలకొల్లుకు నిత్యం వందల కొద్ది వాహనాలు, స్కూల్ బస్సులు వెళ్తాయని, అలాగే వంతెనంపై నుంచి స్కూలు విద్యార్థులు, గ్రామ ప్రజలు ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో దాని పక్కనే కొత్త వంతెనం నిర్మాణ పనులు చేపట్టారని పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారని దీంతో జిన్నూరు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త వంతెన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని మరో వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రధాన కాలువ నుంచి చెరువులోకి వచ్చే పైపులైన్ గొట్టాలు బురదమలినాలతో నిండిపోయి మంచినీళ్లు దుర్వాసన వస్తున్నాయని, చెరువు గట్టుపైచెత్తాచెదారం పేరుకుపోయి దుర్భరంగా ఉందని దీంతో మంచినీళ్లకు గ్రామప్రజలుతీవ్రఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం బోరు నీరుతాగుతున్నామనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. కావున మంత్రివర్యులు జిన్నూరు సమస్యల పట్ల స్పందించి చెరువు




చుట్టూ రీవిట్ మెంట్ నిర్మించాలని, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని వినతిపత్రం పేర్కొన్నారు. గ్రామస్తులు సమస్యలను మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి చర్చించి. ఈ వినతి పత్రాలను అందజేశారు.మంత్రి రామానాయుడు వెంటనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొత్త బ్రిడ్జి పనులు కూడా తొందరగా అయ్యేలాగా చూస్తానని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలందరూ మంత్రి రామానాయుడుకు

శుభాకాంక్షలు తెలియ చేశారు. దండు వెంకట గోపాలకృష్ణరాజు, దేవళ్ల ప్రసాదు,భూపతి రాజు సత్యనారాయణ రాజు, విటాకుల రమణారావు, పెన్మెత్స పెదబాబు, పెన్మెత్స చినబాబు, కోసూరి సుబ్బరాజు, కోసూరు రాజా,కాశి రాజు, తదితరులు వినతి పత్రాలు అందజేసిన వారిలో ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి..

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.**

**మునగపాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..**

**అనకాపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. మునగపాక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు.

సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు, రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని అధికారులకు ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. సీసీటీవీ వ్యవస్థ మరింత బలోపేతం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద అలాగే ఇతర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ట్రాఫిక్ నియంత్రణను కఠినతరం చేయాలన్నారు.

**పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష..**

పెండింగ్ కేసులపై ఎస్పీ తుహిన్ సిన్హా అధికారులతో సమీక్షించారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. స్టేషన్ ప్రాంగణంలో ఉన్న సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకుని, వాటికి సంబంధిత కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు.





**రౌడీ షీటర్స్‌పై ప్రత్యేక నిఘా..**

రౌడీ షీటర్ పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్లు మరియు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు ప్రస్తుతం ఏ పనులు చేస్తున్నారో గమనించాలని సూచించారు. దొంగతనాలు అలాగే ఇతర నేరాలను అరికట్టేందుకు గస్తీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని, రాత్రిపూట గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు.

స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఎస్పీ స్వయంగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ధనుంజయ రావు, మునగపాక ఎస్సై పి. ప్రసాదరావు పాల్గొన్నారు.

# కోళ్ల మృత్యువాత ఘటనలో ఆందోళన వద్దు

**మంత్రి కందుల దుర్గేష్..**

**కానూరు అగ్రహారంలో కోళ్లు మృత్యువాత పడ్డాయన్న ఘటనపై స్పందించిన మంత్రి ..**

**కోళ్లకు వైరస్ సోకకుండా అధికార బృందం జాగ్రత్త చర్యలు..**

**ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారు..**

**కొద్ది రోజులు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని మంత్రి దుర్గేష్ సూచన..**

**నిడదవోలు, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృత్యువాత పడిన ఘటనపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతితో పాటు స్థానిక ఎంపీడీవో సి.హెచ్ వెంకట రమణ, ఎమ్మార్వో అచ్యుత కుమారిలతో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన 10వేల కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాని భరోసా ఇచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు



చేయనున్నామన్నారు. దయచేసి కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. కానూరు అగ్రహారం గ్రామానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రత్యేకించి ఫౌల్ట్రీ నిర్వాహకులు ఈ అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు.కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి భరోసా ఇచ్చారు.

## పట్టుబడిన పిడిఎస్ బియ్యం ఈనెల 14న వేలం..

**జెసి చిన్న రాయుడు..**



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో నిల్వ ఉన్న 47.274 అలాగే 16.00 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ఫిబ్రవరి 14 న ఉదయం 11 గంటలకి బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 47.274 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని గోపాలపురం యం.యల్.యస్ పాయింట్ లో నిల్వ చేసినట్లు చెప్పారు. 16 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దేవరపల్లి శ్రీవేంకటేశ్వర రైస్ మిల్లు లో విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేసిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి 20 రూపాయలు చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచామన్నారు.ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 11.00 గంటలకు గోపాలపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద మధ్యాహ్నం 1.00 గంటకు దేవరపల్లి శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు వద్ద బహిరంగ వేలం వేస్తామన్నారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా 5,000 రూపాయల ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## ఇరువురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్..

**మరో ముగ్గురు రిసీవర్లు కూడా అరెస్ట్..**

**23 లక్షల విలువైన 251 గ్రాముల బంగారం, 13 కేజీల వెండి స్వాధీనం..**





**ఏలూరు, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు మరియు పరిసర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి ఇరువురు అంతర్ రాష్ట్ర నేరగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 23 లక్షల విలువైన పావు కేజీ బంగారం, మూడు కేజీల వెండి ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ సోమవారం మీడియా కు వివరించారు. ఏలూరు మరియు పరిసర ప్రాంతాలలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసులకు సంబంధించి నేరస్తులను పట్టుకోవడం కోసం ఎస్ డి పి ఓ డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో సిఐలు వి. కోటేశ్వరరావు, పి . కృష్ణ, సిహెచ్. రాజశేఖర్, ఎస్ ఐ కే.ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, అలాగే నేరాలు జరిగిన ఆధారాలును బట్టి సిసిఎస్ సిఐ సిహెచ్ రాజశేకర్ మరియు కైకలూరు టౌన్ సిఐ కృష్ణ నిందితులను గుర్తించి, హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి ల విచారణలో కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో మరొక ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణలో 105 కేసులు ఆంధ్రాలో 6 కేసుల్లో నిందితుడిగా ఉన్న పశ్చిమగోదావరి జిల్లా భీమవరం చెందిన చంటి, శ్రీనివాసరావు లను అరెస్టు చేసి వారు దొంగిలించిన సొమ్ము రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మీరు దొంగిలించిన బంగారు వెండి వస్తువులను మాఠ్రరాజు, అమ్మిరాజు, సాల్మన్ రాజుల ద్వారా విక్రయించే వారిని ఎస్పీ తెలిపారు. వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. కాగా నిందితులు ఇరువురు రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడే వారిని వీరు గతంలో పోలీస్ ఉన్నతాధికారులు ఇళ్ళళ్ళలో కూడా నేరాలు చేసిన చరిత్ర ఉందని ఎస్పీ వెల్లడించారు. ఏలూరు, కాకినాడ, గుంటూరు, భీమవరం, హైదరాబాదు, ఖమ్మం సహా వివిధ పోలీస్ స్టేషన్లలో వీరిపై సుమారు 16 కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచి నిందితులను అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేసినందుకు కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్ ప్రసాద్, ఏఎస్ఐ పూర్ణచంద్రరావు, రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్ లను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

## హెల్మెట్ లైసెన్స్ వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుంటే భారీ జరిమానా తప్పదు





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రహదారి భద్రత రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణంలో రహదారి భద్రత మోటార్ వెహికల్ తనిఖీ అధికారిణి ఎన్ ప్రసన్నకుమారి తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఫిబ్రవరి 10వ తేదీ సోమవారం బాపట్ల పట్టణ సీల్ రోడ్ సెంటర్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ చేపట్టారు హెల్మెట్లు వాహనాల ధ్రువీకరణ పత్రాలు లైసెన్సులు లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించడం జరిగిందని ప్రసన్నకుమారి చెప్పారు ఈ సందర్భంగా రహదారి భద్రత కోసం ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడమే కాకుండా భద్రత నిబంధనలపై వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా వాటి నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా వాహనాల తనిఖీ అధికారిణి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అంకమ్మరావు కిషోర్ రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?

మా దృష్టి అభివృద్ధి వైపు ఉంది.. మీపై వచ్చేలా చేసుకోవద్దు

మీ ఆధిపత్య పోరులోకి మా కుటుంబాన్ని ఎందుకు తీసుకొస్తారు

వ్యవస్థల్ని నిర్వీర్యం చేయడం, వాడుకోవడం గురించి మీరు చెబుతారా..

**అనంతపురం ఫిబ్రవరి 10:** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే



దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు

## కల్లు గీత కులాల షాపుల కేటాయింపు ప్రక్రియలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చేతన్






**పుట్టపర్తి, ఫిబ్రవరి 10:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కల్లుగీత కులాల వారికి షాపుల ను రిజర్వు చేస్తూ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని 9 కల్లుగీత ఉపకులాల వారికి షాపులను కేటాయించే ప్రక్రియలో భాగంగా పుట్టపర్తి లోని సాయి ఆరామంలో సోమవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పాల్గొన్నారు.

జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తు దారులకు దుకాణాలు కేటాయింపు కొరకు ఏర్పాటుచేసిన కార్యక్రమం నిర్వహించారు. పూర్తి పారదర్శకత పద్ధతిలో ప్రభుత్వం నిర్దేశించిన విధానం ద్వారా జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. దీనికి సంబంధించి జిల్లాలో 9 షాపులకు గాను మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయి. పుట్టపర్తి స్టేష న్ కి సంబంధించి గెజిట్ సీరియల్ నెంబర్. 95 లోని 1 షాప్ కు 10 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పుట్టపర్తి మండలం బీడుపల్లి గ్రామానికి చెందిన ఈడిగా శ్యామల అనే మహిళకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించిన లాటరీ పద్ధతి ప్రక్రియలో షాపు దక్కింది. అలాగే హిందూపురం సంబంధించి 3 షాపులకు 38 దరఖాస్తులు కాగా ఇందులో గెజిట్ నంబర్ 88 కు సంబంధించి హిందూపురం పట్టణానికి చెందిన ప్రశాంత్ గౌడ్ కు షాపు దక్కింది. 91 గెజిట్ నెంబర్ కు సంబంధించి ఈడిగ హనుమయ్య కల్లుమరి పరిగి మండలం, 92 గెజిట్ నెంబర్ కు సంబంధించి ఈడిగ రంజిత గోరంట్ల మండలం బూదిలి కి లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. పెనుగొండ రూరల్ కు సంబంధించి గెజిట్ నెంబర్ 93 కు గాను ఒక షాపుకు కేవలం ఒక దరఖాస్తు వచ్చింది. ఇందులో పెనుకొండ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఈడిగ కుమార్ లాటరీ పద్ధతి ద్వారా షాపును దక్కించుకున్నారు. ధర్మవరం స్టేషన్ కు సంబంధించి 2 షాపులకు గాను 5 దరఖాస్తులు రాగా ఇందులో గెజిట్ సీరియల్ నెంబర్ 89కి ధర్మవరం సిద్దయ్య గుట్టకు చెందిన శ్రీశైలం పురుషోత్తం గౌడ్ లాటరీ పద్ధతి ద్వారా షాపును దక్కించుకున్నారు. అలాగే గెజిట్ నెంబర్ 94 తాడిమర్రి కి సంబంధించి ఒక షాపుకు కేవలం 1 దరఖాస్తు మాత్రమే రాగా ఇందులో ఎర్రమల భాస్కర్ గౌడ్ లాటరీ పద్ధతి ద్వారా షాపును దక్కించుకున్నారు. కదిరికి సంబంధించి 2 షాపులకు 5 దరఖాస్తులు వచ్చాయి. గెజిట్ నెంబర్ 90 కి గాను నల్లచెరువు మండలం ఓబిచర్ల గ్రామానికి చెందిన మనోహర్ కు లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. అలాగే గెజిట్ నెంబర్ 96 కు గాను ఎన్ పి కుంట మండలం మేకల చెరువుకు చెందిన ఆదిమూలం సౌజన్య లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , ఇన్చార్జ్ తాసిల్దార్ నీలకంఠారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ శాఖ మునిస్వామి , జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గోవిందా నాయక్ , ఏ ఈ ఎస్ లు నరసింహులు , పుట్టపర్తి పట్టణ సీఐ సునీత జిల్లాలోని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఉద్యోగ సిబ్బంది స్థానిక పోలీస్ అధికారులు , పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ లాటరీ పద్ధతి ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా కొనసాగించడం జరిగింది.

# మున్సిపల్ స్థలాల్ని కబ్జా చేస్తే కఠిన చర్యలు





.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

మున్సిపల్ స్థలాల కబ్జాతో పాటు పలు అంశాలపై ఫిర్యాదులు

**అనంతపురం, ఫిబ్రవరి 10 :** అనంతపురం అర్బన్ పరిధిలోనిఅనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాలు కబ్జాపై ఎమ్మెల్యే దగ్గుబాటి సీరియస్ అయ్యారు. వెంటనే ఆక్రమించిన ప్రాంతంలో సర్వే చేయించి మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలిసి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరించారు. అధికారులతో కలిసి ప్రతి ఒక్కరి సమస్య ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని కొందరు ఫిర్యాదు చేయగా మరికొందరు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి సమస్యల మీద ఫిర్యాదులు చేశారు. వీటన్నింటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ స్థలం చాలా విలువైనదని దీనిని కొందరు ఆక్రమించారని వెంటనే సర్వే చేపట్టి ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాగే ప్రసన్నాయపల్లి వద్ద ఉన్న 20 ఎకరాల స్థలం ఉందని, అది కూడా కబ్జాలకు గురైందని. దీనిని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ సమస్య తీర్చడానికి 60 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ మంజూరైందన్నారు. అయితే అది ఇప్పటికే పూర్తైందని.. దీనిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఆయన వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మరోవైపు మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## శ్రీ లక్ష్మి గణపతి సన్నిధి లో నూతన వధూవరులు ప్రత్యేక పూజలు

**తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 10:** బిక్కవోలు మండలం బిక్కవోలులో శ్రీ లక్ష్మి గణపతి స్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారిని దర్శించుకుని,వేద పండితుల ఆశీర్వదం పొందిన నూతన వధువరులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘ దంపతులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతులు,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.



## అన్నవరం గ్రామంలో బిజెపి కార్యకర్తల సంబరాలు



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామంలో బీజేపీ కార్యకర్తల సంబరాలు ఢిల్లీలో బిజెపి అఖండ మెజార్టీ సాధించిన సందర్భంగా సాధించిన సందర్భంగా సోమవారం కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన. విశ్వేశ్వరావు ఆదేశాల మేరకు సింగిలదేవి.సత్తి రాజు సోము. సత్తిబాబు ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా అన్నవరం తొలి పాంచల వద్ద అందరికీ స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సోము. సురేష్ తోట. వెంకటరమణ దాసరి. సాగర్ పలివెల. నూకరాజు మదన. కాశీ యండమూరి సురేష్ సతీష్ రాజు సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుడు రావి రాజు గోపాల్ తండ్రి వియోగం నివాళులర్పించిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల మండలం బేతపూడి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు రావి రాజు గోపాల్ రెడ్డి తండ్రి రావి నల్ల కోటి రెడ్డి మరణించగా సోమవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమెరికాలో చేనేత ఎక్స్ పోలు

మంత్రి సవితతో చికాగో ప్రతినిధులు



**అమరావతి ఫిబ్రవరి 10:** రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ లో చికాగో లో పురుద్యూ యూనివర్శిటీ, జీఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్ఏ గ్లోబల్ మిల్లిట్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి సవితకు చికాగో ప్రభుత్వ ప్రతినిధి లా షాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో చికాగో రాష్ట్ర ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్ పో లు నిర్వహిస్తామన్నారు. పురుద్యూ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్ పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్ శిక్షణివ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాకర్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృష్ణమూర్తి, తిరునగరి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం 1,01,000 విరాళం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు అందజేసిన నాగిరెడ్డి

**కనిగిరి ఫిబ్రవరి 10 :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పరిసర ప్రాంతాల్లో ఫ్లోరైడ్ మహమ్మారి ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తుందని ఇటీవల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫ్లోరైడ్ సమస్యపై ఫ్లోరైడ్ బాధితుల్ని కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ లో ఫ్లోరైడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరపు నాగిరెడ్డి దాతృత్వంతో ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ సెంటర్ ఆధునీకరణకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి ఒక లక్ష ఒక వెయ్యి రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ దాతల దాతృత్వం అభినందనీయమని, ఫ్లోరైడ్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గంగవరపు నాగిరెడ్డిని అభినందించారు.

## నాక్ లో మండపేట డిగ్రీ కాలేజ్ కు బి గ్రేడ్..

**కోనసీమ జిల్లా ఫిబ్రవరి 10:** ఎన్ ఎ సి సి ( నాక్ ) లో మండపేట డిగ్రీ కళాశాల కు బి గ్రేడ్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ టి కే వీ శ్రీనివాసరావు తెలిపారు. డిగ్రీ కళాశాల లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 లో మండపేట డిగ్రీ కళాశాల కు నాక్ గుర్తింపు లభించిందన్నారు. ఇపుడు తిరిగి నాక్ లో బి గ్రేడ్ లో 2.33 పాయింట్ లు సాధించినట్లు తెలిపారు.ఈ సారి కంప్యూటర్ లో వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జనవరి 30, 31తేదీలలో నాక్ బృందం కళాశాల లో పరిశీలన చేసిన అనంతరం ర్యాంక్ ప్రకటించారని చెప్పారు. నాక్ బృందం లో గుజరాత్ కు చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శిరీష్ కులకర్ణి, మహారాష్ట్ర పరబానీ నుండి బిలాస్ సోను, మధ్యప్రదేశ్ కు చెందిన ప్రమోద్ కుమార్ రాయ్ లు ఉన్నారన్నారు. భోధన, మూల్యాంకనం, సౌకర్యాలు, మౌలిక వసతులు వంటి పలు అంశాలను పరిశీలించారని పేర్కొన్నారు. గత మూడేళ్లలో కళాశాల ను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. నాక్ గుర్తింపు రావడం లో నాక్ కోఆర్డినేటర్ ఆనంద్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ నేమాని కిరణ్ కుమార్ లు చేసిన కృషి ని అభినందించారు. వచ్చే ఏడాది నుండి కళాశాల లో పి.జి కోర్సులు ప్రవేశ పెట్టేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# చంద్రబాబుది రైతు రాజ్యం





**రైతు వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్ లి**

**40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి ఫిబ్రవరి 10:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది రైతు రాజ్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ కార్యక్రమం తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈరోజు 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందించామని గొప్పగా చెప్పుకొనే విధంగా ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు ముఖపట్నం పుట్టపర్తి రూరల్ మండలాలకు సుమారు 40 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరయ్యాయని వీటి విలువ సుమారు 1. 72 కోట్లు ఉన్నారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి రైతుల నుంచి సర్వీస్ కు రూ. 10,600 లు మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏఈ ఈ కార్యాలయం 23 లక్షలతో భవనాన్ని నిర్మించామని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని పేర్కొన్నారు. దేశంలో 70 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. పూర్వం రైతులు పాడిపంటలతో కుటుంబాలు కలకలలాడేటివిని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులు వ్యవసాయ సాగుకు పెట్టులేక పెట్టుబడులు పెట్టలేక వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ పెట్టుబడి తో లాభసాటి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు. ట్రాన్స్ ఫార్మార్లు కోసం రైతులు ఎవరు వ్యవసాయ అధికారులకు కానీ స్థానిక ప్రజాప్రతినిధులకు కానీ వీటి కోసం డబ్బులు ఇవ్వద్దని సూచించారు. విద్యుత్ సర్వీసులు ,ట్రాన్స్ఫార్మర్లు కావాల్సిన రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఈ శివరాముడు, ఏఈ లు వెంకటేష్ నాయక్, చంద్ర నాయక్, శ్రీనివాసులు ,టీడీపీ మండల నాయకులు కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ మల్లిరెడ్డి, విజయ్ కుమార్ ,టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,బంగారు కృష్ణమూర్తి, వల్లపు సోమశేఖర్ ,బైరాపురం సర్పంచ్ రవి, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గ్రంథాలయ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ.. కొత్త చెరువులో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం 2025 క్యాలండర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆవిష్కరించారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి







**405 అర్జీలు**

**- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం, ఫిబ్రవరి 10 :** అనంతపురం జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచివచ్చే అర్జీలను వెంటనే విచారించిపరిష్కారం చూపాలని అనంతపురం జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులకు ఆదేశించారు- అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు.

- జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 405 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.

o- ఈ సందర్భంగా జాయింట్ శివ నారాయణ శర్మ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కోపరేటివ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్స్, కోపరేటివ్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, డిసిఓ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డీఎల్పిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎంపికైన వైసిపి కన్వీనర్ లు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి- ఎమ్మెల్సీ తోట



**కోనసీమ జిల్లా ఫిబ్రవరి 10:** వైసిపి పలు విభాగాలకు కన్వీనర్ లు గా ఎంపికైన వారు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసిపి కార్యలయం లో సోమవారం నిర్వహించిన అభినందన సభ లో ఆయన మాట్లాడారు. మండపేట మునిసిపల్ విభాగం వైసిపి కన్వీనర్ గా పిల్లి శ్రీనివాస్, సంస్కృతిక విభాగం కన్వీనర్ కొనగళ్ళ ఏ యూ భాస్కరరావు, సోషల్ మీడియా విభాగం కన్వీనర్ జొన్నపల్లి సత్తిబాబు లను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజుబాబు, విప్ పోతంశెట్టి ప్రసాద్, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు,సీనియర్ నాయకులు జిన్నూరి సాయిబాబా, పెంకే వెంకటరావు పాల్గొన్నారు.

## శ్రీ కుటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి, ఆదిత్యా శేషారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల



**తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 10:** అనపర్తి మండలం కుతుకులూరులో శ్రీ కుటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి,ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి దంపతులు,ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అనపర్తి నియోజకవర్గం పరిశీలకులు చింతల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ,కుతుకులూరు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామూరు సర్కిల్ పరిధిలోని ప్రజలకు సీఐ కీలక సూచనలు



**కనిగిరి ఫిబ్రవరి 10 :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో గత కొంతకాలంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సీఐ ఎం భీమానాయక్ మాట్లాడుతూ ఎక్కువ శాతం ప్రమాదాలు హెల్మెట్ లేకపోవడం వలన జరుగుతున్నాయని అన్నారు. అలాగే ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణించడం వలన వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. అలాగే పశువులను రోడ్లపైకి వదలకుండ ఉండాలని, ఇటీవల కొన్ని ప్రమాదాలు పశువులను రోడ్లపైకి వదలడం వలన జరుగుతున్నాయని పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించడం వలన ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని పశువుల యజమానులకు సూచించారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత, పోషకాహార లోపం నివారణ



**రాప్తాడు, ఫిబ్రవరి 10:** చిన్నారులకు రక్తహీనత, పోషకాహార లోపం నివారించవచ్చని డాక్టర్ శివకృష్ణ సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో సోమవారం రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నులిపురుగుల వలన ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన ఉంటుందన్నారు. ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల చదువుపై ఏకాగ్రత, నేర్చుకొనే సామర్థ్యం పెరుగుతుందన్నారు. 1-19 ఏళ్ల పిల్లలు ఈ మాత్రలు వేసుకోవాలన్నారు. గోళ్లను చిన్నవిగా శుభ్రంగా వుంచుకో వాలయునని , బహిరంగ మలవిసర్జన చేయకూడదన్నారు. కూరగాయలు, పండ్లు శుభ్రమైన నీటితో కడిగి తినాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఎంఈఓ, హెచ్ఎం సాంబశివుడు, సీహెచ్ఓ శివప్రసాద్, ఏఎన్ఎం లీలావతి, ఆశా కార్యకర్తలు గాయత్రి, చంద్రకళ పాల్గొన్నారు.

## ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ గా భీమిరెడ్డి అంజనరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా శ్రీనివాస్





**రాప్తాడు, ఫిబ్రవరి 10:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ గా హంపాపురం వీఎస్ఏ భీమిరెడ్డి అంజనరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాప్తాడు వీఏఏ మోపూరి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ఆదివారం విజయవాడలో జరిగిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల సమావేశం లో 26 గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలు పాల్గొనగా తమ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఐక్య కార్యచరణ సమితిని ఏర్పాటు చేశామన్నారు. శ్రీనివాస్ ను పలువురు సచివాలయం ఉద్యోగులు అభినందించారు. సెక్రటరీ జనరల్ గా కూన వెంకట సత్యనారాయణ, ట్రెజరర్ గా మురళి బాబు, వైస్ ఛైర్మన్ గా మహాలక్ష్మి, మధులత, అరుణకుమారి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గుడి నాగరాజు, కిషోర్, మోపూరి శ్రీనివాసులు, పబ్లిసిటీ సెక్రటరీగా అశ్వర్థ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెరమీదకి తీసుకొచ్చిన రేషనలైజేషన్ ప్రక్రియను కారణంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో చర్చించి తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు రావలసిన అరియర్స్, నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వడంతోపాటు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపచేయాలన్నారు. స్పష్టమైన జాబ్ చార్టును రూపొందించాలన్నారు. సచివాలయ వ్యవస్థలోని శాఖలకు సర్వీసు రూల్స్ రూపొందించి పదోన్నతి కల్పించాలన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు. అంతర్ జిల్లాల బదిలీలకు కూడా అవకాశం కల్పించాలన్నారు.

## పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి

**- అనకాపల్లి అదనపు ఎస్పీ దేవ ప్రసాద్**






**విశాఖపట్నం, ఫిబ్రవరి 10):** అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సాయుధ బలగాలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి, అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా వ్యవహరించేందుకు రీఫ్రెష్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ మొబిలైజేషన్ శిక్షణ పోలీసు సిబ్బందికి వత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడు - తుందన్నారు. అదనపు ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల భాద్యతలను, సేవా తత్వాన్ని ప్రశంసిస్తూ, నియంత్రిత శిక్షణ ద్వారా క్రమశిక్షణ, వ్యూహాత్మక ప్రణాళికలు, అత్యవసర స్పందనతీరు తదితర అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితం, కుటుంబ సంక్షేమం, పిల్లల విద్యాభివద్ధిపై కూడా దష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ శిక్షణలో భాగంగా వత్తిపరమైన నైపుణ్యాలు, మెళకువలు, ఇన్/అవుట్ డోర్ క్లాసులు, సర్వీస్ రూల్స్ తదితర అంశాలను సమగ్రంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డార్క్ చాక్లెట్ ఒక రోజులో ఎంత తినాలి?



డార్క్ చాక్లెట్ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విషయాన్ని వైద్యనిపుణులు తరచూ చెబుతుంటారు. కానీ, ఏ డార్క్ చాక్లెట్ అని, ఎంత పరిమాణంలో ఆరోగ్యానికి మేలు చేస్తుందో మనకు ఎలా తెలుస్తుంది.. ఈ విషయాలు కూడా తప్పనిసరిగా తెలుసుకోవాలంటున్నారునిపుణులు. సాధారణంగా మార్కెట్లో లభించే చాక్లెట్లు ముదురు రంగులో ఉండవు. కోకో శాతం ఎంత మొత్తంలో ఉంటుందో తెలియకపోవడంతో చాక్లెట్ల విషయంలో గందరగోళం ఉంటుంది. కాబట్టి ఏ చాక్లెట్ డార్క్ హెల్తీగా పనిచేస్తుంది..? చాక్లెట్‌లో ఉపయోగించే కోకో మొక్క నుండి వస్తుంది. ఇందులో అధిక స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు ఉంటాయి. కానీ మార్కెట్లో లభించే చాక్లెట్‌లో చక్కెర, పాలు, కోకో వెన్న, చాలా తక్కువ మొత్తంలో కోకో ఉంటాయి. కానీ డార్క్ చాక్లెట్‌లో కోకో ఎక్కువగా ఉంటుంది. చక్కెర తక్కువగా ఉంటుంది. యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రకారం, 70 నుండి 85 శాతం కోకో కలిగిన 101 గ్రాముల చాక్లెట్ బార్‌లో దాదాపు 8 గ్రాముల ప్రోటీన్, దాదాపు 11 శాతం డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇందులో 12ఎస్త్ర ఇనుము, 230ఎస్త్ర మెగ్నీషియం ఉంటాయి. మెడికల్ న్యూస్ టుడే అధ్యయనం ప్రకారం, రోజుకు 20 నుండి 30 గ్రాముల డార్క్ చాక్లెట్ తినవచ్చు. కోకో ఎంత ఎక్కువగా ఉంటే, అందులో ఫ్లేవనాయిడ్లు అంత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కనీసం 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ కోకో ఉన్న చాక్లెట్ ఆరోగ్యానికి మంచిది. డార్క్ చాక్లెట్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

# వీరికి దానిమ్మ వేరీ డేంజర్!



ఆరోగ్యానికి అత్యంత మేలు చేసే పండ్లలో దానిమ్మ కూడా ఒకటి. ఇందులోని పోషకాలు విటమిన్ సి, కే, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్ లాంటి ఎన్నో యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి సమృద్ధిగా అందిస్తుంది. జీవక్రియ, రోగ నిరోధక శక్తి మెరుగుపరచడానికి సహకరిస్తుంది. ఎముకలను బలోపేతం చేయడానికి.. కణ విభజన, రక్త పోటును నియంత్రించడానికి కూడా కీలకపాత్ర వహిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మెరిపిస్తుంది. రక్తహీనతను తరిమికొట్టి.. ఎర్ర రక్త కణాల నిర్మాణానికి తోడ్పడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా దానిమ్మ ఎంతగానో సహకరిస్తుంది. దానిమ్మ.. పండు, తొక్క, గింజలు, పూలు అన్నీ పోషకాలను ఇచ్చేవే. చర్మ అలెర్జీ- మీకు అలెర్జీ సమస్యలు ఉంటే దానిమ్మ తినకూడదు. ఇలా చేయడం వల్ల మీ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మపండు తినడం వల్ల శరీరంలో రక్తం పెరుగుతుంది. చర్మ సంబంధ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండు తినడం వల్ల చర్మంపై మచ్చలు, అలెర్జీ వంటి సమస్యలు కలగవచ్చు. తక్కువ రక్తపోటు ఉన్నవారు- తక్కువ రక్తపోటు ఉన్నవారు కూడా దానిమ్మపండు తినకూడదు. ఎందుకంటే దానిమ్మపండు చల్లదనాన్ని కలిగిస్తుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణ వేగాన్ని తగ్గిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, తక్కువ రక్తపోటుకు మందులు తీసుకునే వ్యక్తులు దానిమ్మపండు తినడం వల్ల హాని కలుగుతుంది. ఎందుకంటే అందులో ఉండే మూలకాలు ఔషధంతో చర్య జరుపుతాయి. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది. హైపర్ టెన్షన్ లేదా అధిక రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తపోటు ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నవారు దానిమ్మ పండు తీసుకోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతాయి. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తింటే హార్మోన్ల అసమతుల్యతకు గురవుతారు. దానిమ్మపండును ఎప్పుడూ ఖాళీ కడుపుతో తినకూడదు. ఎందుకంటే దీన్ని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దానిమ్మను తినకూడదు. ముఖ్యంగా హై షుగర్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. డయాబెటిస్ ఉన్నవారు ఎక్కువగా దానిమ్మ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. దానిమ్మ పండులో నేచురల్ షుగర్లు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచే అవకాశం ఉంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగవచ్చు. అజీర్ణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండు తింటే కడుపు ఉబ్బరం, అసౌకర్యం అనిపించే అవకాశం ఉంది. దానిమ్మలోని చల్లని స్వభావం కారణంగా, జీర్ణ ప్రక్రియ సరిగ్గా జరగదు. కాలేయ సంబంధ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తినడం వల్ల జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం కలగవచ్చు. గ్యాస్ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తింటే గ్యాస్ మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# మందారం ఆరోగ్యానికి మంచి మెడిసిన్!



మందార మీ జుట్టు పొడుగ్గా పెరిగేలా, తెల్లవెంట్రుకలు రాకుండా నివారించడంలో మందార బెస్ట్ మెడిసిన్ అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. అయితే, మందార పువ్వు జుట్టుకు మాత్రమే కాదు.. మన ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా. హెయిర్ ఫాల్ సమస్యకు మందార పువ్వు మంచి మెడిసిన్ లా పనిచేస్తుంది. అవును మందార పువ్వును ఉపయోగించి వెంట్రుకలు ఊడిపోకుండా చేయొచ్చు. అలాగే మీ జుట్టు పొడుగ్గా పెరిగేలా, తెల్లవెంట్రుకలు రాకుండా నివారించడంలో మందార బెస్ట్ మెడిసిన్ అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. అయితే, మందార పువ్వు జుట్టుకు మాత్రమే కాదు.. మన ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా. మందార పువ్వులలో ఇనుము పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోని రక్తహీనతను దూరం చేస్తుంది. మందార మొగ్గలను రుబ్బి దాని రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని తాగడం వల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనితో పాటు, మందార పువ్వులు తినడం వల్ల కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. అలాగే, మందార ఆకుల టీ తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. మందార పువ్వులో పెద్ద మొత్తంలో యాంటీ ఏజింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. వయసు పైబడినా సంకేతాలు కనిపించకుండా చేసి మీ అందాన్ని చెక్కుచెదరకుండా ఉంచుతుంది. మందారం వాడకంతో మనం ఫ్రీ రాడికల్స్ నుండి కూడా ఉపశమనం పొందుతాము. హైబిస్కస్ టీ తాగడం వల్ల అధిక రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. విటమిన్ సి అధికంగా ఉండే మందార ఆకులు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. తరచుగా జలుబు, దగ్గు సమస్యతో బాధపడుతున్నవారికి మందారం టీతో ఉపశమనం లభిస్తుంది. మందారం పూలతో గొంతు నొప్పి నుండి కూడా ఉపశమనం లభిస్తుంది. మందార ఆకులు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. మందార పువ్వు ఆకులు జుట్టును మందంగా, మృదువుగా, మెరిసేలా చేస్తాయి. దీని ఆకులతో తయారు చేసిన హెయిర్ ఆయిల్ జుట్టును పొడవుగా, మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

# మునగ ఆకుల నీటిని తాగితే కలిగే ప్రయోజనాలు తెలిస్తే



మునగచెట్టును సాధారణంగానే మిరాకిల్ ట్రీ అని అంటారు. విటమిన్లు, ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లు మునగాకులో పుష్కలంగా ఉంటాయి. మునక్కాడలు మాత్రమే కాదు.. మునగ ఆకుల గురించి, వాటి ఆరోగ్య ప్రయోజనాల గురించి కూడా ఇటీవల ప్రజల్లో అవగాహన పెరిగింది. మునగ ఆకులను నీళ్లలో మరిగించి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో మునగ ఆకుల నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మునగ ఆకులలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచుతుంది. విటమిన్ సి ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడే తెల్ల రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. జలుబు, దగ్గు , ఫ్లూ వంటి సాధారణ అనారోగ్యాలను నివారించడంలో పనిచేస్తుంది. ఖాళీ కడుపుతో మునగ ఆకుల నీటిని తాగడం వల్ల జీవక్రియను పెంచడం, ఆకలిని తగ్గించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది మీకు ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచుతుంది. అనారోగ్యకరమైన ఆహారాలను తినాలనే కోరికను తగ్గిస్తుంది. మునగ ఆకుల నీరు మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో మునగ ఆకుల నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థను చురుగ్గా ఉంచుతుంది. మలబద్ధకాన్ని తగ్గించడానికి, ప్రేగు కదలికలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరాన్ని శుద్ధి చేసి హానికరమైన టాక్సిన్‌లను బయటకు పంపుతుంది. మునగ ఆకులలో డిటాక్సిఫైయింగ్ లక్షణాలు కలిగిన సమ్మేళనాలు ఉంటాయి. తద్వారా ఇది సాధ్యమవుతుంది. మునగ ఆకులలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. మన శరీరానికి కావాల్సిన ఐరన్ లభిస్తుంది. రోజు ఉదయాన్నే ఒక గ్లాసు మునగ ఆకుల నీటిని తాగుతూ ఉంటే రోజంతా అవసరమైన శక్తిని పొందవచ్చు. మునగ నీరు ఆరోగ్యానికి, చర్మానికి, జుట్టుకు చాలా మంచిది. ఈ నీటిలో ఉండే విటమిన్లు ఆక్సీకరణ, యాంటీఆక్సిడెంట్ ఒత్తిడిని తగ్గిస్తాయి. చర్మాన్ని మృదువుగా, జుట్టును బలంగా చేస్తాయి.

## బిజినెస్

### ముంచేస్తోన్న డిజిటల్ స్టార్స్ ఫ్యాషన్ బ్రాండ్స్‌లోనే ఎక్కువ మోసాలు



డిజిటల్ స్టార్లుగా చెప్పుకుంటున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు వినియోగదారులను భారీగా తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారస్తున్నారని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) వెల్లడించింది. మూడింట రెండొంతుల మంది లేదా 69 శాతం మంది నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతూ.. వినియోగదా రులను ముంచేస్తోన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024' జాబితాలో పేర్కొన్న ఇన్‌ఫ్లుయెన్సర్ల తీరును పరిశీలించి ఎఎస్‌సిఐ ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. 2024 సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్‌స్ట్రాగాం, యూట్యూబ్‌లో ప్రమోట్ చేసిన పోస్టులను పరిశీలించింది. ఈ టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను దాదాపు 11 కోట్ల మంది అనుసరిస్తున్నారు. ఎఎస్‌సిఐ రిపోర్ట్ ప్రకారం.. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) నిబంధనల ప్రకారం.. ఉత్పత్తులు, బ్రాండ్ ప్రమోషన్ సమయంలో కీలక వివరాలను వినియోగదారులకు వెల్లడించడంలో 69 శాతం మంది విఫలమవుతున్నారు. 100 పోస్టుల్లో 29 మాత్రమే తగినన్ని వివరణలతో కూడినవి ఉంటున్నాయి. 69 కేసుల్లోనూ ఉల్లంఘనలు నిరూపించబడ్డాయి. ముఖ్యంగా ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో 62 శాతం మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుదోవ పట్టించే పోస్టులు పెడుతున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని ఎఎస్‌సిఐ రిపోర్ట్‌లో పేర్కొంది. నియంత్రణ సంస్థల చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని ఎఎస్‌సిఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెక్రటరీ జనరల్ మనిషా కపూర్ పేర్కొన్నారు. టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా నిబంధనలు, పారదర్శకతకు కట్టుబడిలేకపోవడం నిరాశకు గురి చేస్తోందన్నారు.

### రూపాయి మార్పులపై ఆందోళన లేదు



రూపాయి విలువ రోజువారి మార్పులపై రిజర్వ్ బ్యాంక్ పెద్దగా ఆందోళన చెందదని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. శనివారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం మల్హోత్రా మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయన్నారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే రిజర్వు బ్యాంక్ దృష్టి కేంద్రీకరిస్తుందన్నారు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ ఆర్‌బిఐ చూడబోదన్నారు. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే మాత్రమే సెంట్రల్ బ్యాంక్ జోక్యం చేసుకుంటామన్నారు. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోబోమని స్పష్టం చేశారు. రూపాయి విలువ 5 శాతం పతనమైతే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర పెరుగుతుందని గవర్నర్ తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి విలువ తగ్గుతోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు రూపాయిని ఒత్తిడికి గురి చేస్తోన్నాయన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభించొచ్చన్నారు.

# 2047 నాటికి ఫార్మా ఎగుమతులు



భారత ఫార్మా ఎగుమతులు 2047 నాటికి 35,000 కోట్ల డాలర్లకు (రూ.30.10 లక్షల కోట్లు) చేరుతాయని అంచనా. అంటే ప్రస్తుత విలువతో పోల్చితే 10 రెట్లు అధికం. అలాగే ప్రస్తుతం ఫార్మా ఎగుమతుల్లో ప్రపంచ స్థాయిలో భారత్ 11వ స్థానంలో ఉండగా అప్పటికి టాప్ 5లోకి చేరుతుందని ఫార్మెక్సిల్, భారత ఫార్మా సంస్థలతో కలిసి బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన తాజా నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న పరిమాణం ఆధారిత వైఖరి నుంచి విలువ ఆధారిత వ్యూహం అనుసరించడం ద్వారానే భారత్ ఈ ఘనత సాధిస్తుందని కూడా పేర్కొంది. భారత్ ప్రస్తుతం జెనరిక్ ఔషధాల సరఫరాలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. 2023లో ఫార్మా ఎగుమతులు 2,700 కోట్ల డాలర్ల (రూ.2.32 లక్షల కోట్లు) స్థాయిలో ఉండగా 2030 నాటికి 6,500 కోట్ల డాలర్లకు (రూ.5.59 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. రాబోయే కాలంలో స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, ఇన్నోవేటివ్ ఫార్మా ఉత్పత్తులపై దృష్టి సారించటం ద్వారా విలువ మరింతగా పెరుగుతుందని ఆ నివేదికలో తెలిపారు. భారత ఫార్మా సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగంలోకి తేవాలంటే విధానపరమైన మద్దతు అవసరమని ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్చరర్స్ సమాఖ్య (ఐడీఎంఏ) జాతీయ అధ్యక్షుడు విరంచి షా అన్నారు. ప్రధానంగా ఎగుమతులకు నాన్ టారిఫ్ అవరోధాలను తొలగించి విభిన్న దేశాలకు విభిన్న ఎగుమతి వ్యూహాలు అనుసరించాలని సూచించారు. 40 కొత్త కెమికల్, బయోలాజికల్ ఎంటిటీలు అభివృద్ధి దశలో ఉన్న నేపథ్యంలో ఇన్నోవేషన్ విభాగంలో భారత ఎగుమతులు 2047 నాటికి 1,300-1,500 కోట్ల డాలర్లకు (రూ.11.18 -12.90 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. కాగా స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, వ్యాక్సిన్లు, అడ్వాన్స్‌డ్ థెరపీల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా 2047 నాటికి అంచనా వేస్తున్న ఎగుమతుల స్థాయికి చేరగలుగుతామని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రాజా భాను అన్నారు.

# అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు



మన భారత రైల్వేలో సరికొత్త ట్రైన్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అత్యంత శక్తివంతమైన రైళ్లను పట్టాలపై ప్రవేశపెడుతోంది కేంద్రం. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించేందుకు ఎన్నో రైళ్లను తీసుకురాగా, ఇప్పుడు హైడ్రోజన్ రైలును అందుబాటులోకి తేనుంది. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తివంతమైన హైడ్రోజన్ రైలును ప్రారంభించేందుకు భారత రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. త్వరలో ట్రయల్ ఆపరేషన్‌లో ఉంచనున్నారు. కేంద్ర రైల్వే మంత్రి డా. అశ్విని వైష్ణవ్ వారాంతంలో రాజ్యసభకు లిఖితపూర్వకంగా దీని గురించి సమాచారాన్ని పంచుకున్నారు. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ఈ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కి.మీ మార్గంలో పరీక్షించనున్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ తర్వాత హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసిన ఏకైక దేశం భారతదేశం. అయితే, పైన పేర్కొన్న దేశాలలోని హైడ్రోజన్ రైళ్లు 500 నుండి 600 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. భారతదేశ హైడ్రోజన్ రైలు సామర్థ్యం 1,200 %న్గా%. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన హైడ్రోజన్ రైలు అని చెబుతారు. హైడ్రోజన్ రైళ్లలో ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఇక్కడ, హైడ్రోజన్, ఆక్సిజన్ రెండూ కలిసినప్పుడు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తు మోటారుకు శక్తినిచ్చి రైలును కదిలిస్తుంది. ఈ ప్రక్రియలో కాలుష్యం బయటకు రాదు. నీరు ఒక ఉప ఉత్పత్తి. డీజిల్‌తో నడిచే రైలుతో పోలిస్తే దీని శబ్ద కాలుష్యం కూడా తక్కువ. అందువలన హైడ్రోజన్ రైలు దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంధనం నింపడానికి ఎక్కువ సమయం పట్టదు. 20 నిమిషాల్లో ఇంధనం నింపుకుంటే 18 గంటలు ప్రయాణిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# చెత్త రికార్డును ఇంగ్లాండ్‌కు ట్రాన్స్‌ఫర్ చేసిన టీమిండియా





వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 300ం స్కోర్లు చేసి ఓడిన జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. కానీ, ఈ ర్యాంకింగ్‌లో భారత జట్టు ఇప్పుడు వెనుకబడింది. విశేషమేమిటంటే ఇంగ్లాండ్‌ను ఓడించిన భారత జట్టు ఈ దారుణమైన రికార్డును ట్రాన్స్‌ఫర్ చేయడం విశేషం. అవును, వన్డే క్రికెట్‌లో 300ం పరుగులు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిపోయిన జట్టుగా టీమ్ ఇండియా చెత్త రికార్డును లిఖించింది. భారత జట్టు 136 సార్లు 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈక్రమంలో 27 సార్లు ఓడిపోయింది. ఆ విధంగా, అత్యధిక సార్లు 300ం పరుగుల తేడాతో ఓడిపోయిన జట్టుగా టీం ఇండియా రికార్డు సృష్టించింది.

కానీ, కటక్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ విజయం సాధించడంతో, ఈ దారుణమైన రికార్డు ఇంగ్లాండ్‌కు చేరింది. బారాబతి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో, ఇంగ్లాండ్ వన్డే క్రికెట్ చరిత్రలో 300ం పరుగులు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిన జట్టుగా నిలిచింది. ఇంగ్లీష్ జట్టు 99 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఈ సమయంలో 28 సార్లు ఓడిపోయారు. దీంతో అత్యధిక ఓటములు ఎదుర్కొన్న జట్టుగా ఇంగ్లండ్ జట్టు నిలిచింది.

**300ం స్కోరు చేసిన తర్వాత అత్యధిక సార్లు ఓడిపోయిన జట్లు..**

వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌ల్లో ఓడిన జట్ల జాబితాలో ఇంగ్లాండ్ 300ం పరుగులు చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో భారత జట్టు ఉంది.

ఇంగ్లాండ్ 99 మ్యాచ్‌ల్లో 300ం పరుగులు చేసి, 28 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. భారత జట్టు 136 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈసారి 27 సార్లు ఓడిపోయింది. వెస్టిండీస్ జట్టు 62 మ్యాచ్‌ల్లో 300ం పరుగులు చేసింది, వాటిలో 23 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. శ్రీలంక 87 మ్యాచ్‌ల్లో 300 కంటే ఎక్కువ పరుగులు చేసింది. ఈ సమయంలో వారు 19 మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

### ఛాంపియన్స్ ట్రోఫీ.. టీమిండియా ప్రయాణానికి ముహూర్తం ఖరారు!?



క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ప్రారంభం కానుంది. పాక్ జట్టు ఈసారి ఆతిథ్య హోదాలో బరిలోకి దిగనుంది. పాకిస్తాన్ ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వనుండడం 29 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో ఈ మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు భావిస్తోంది. అయితే భారత్ ఆడే మ్యాచ్‌లు మొత్తం దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్ సెమీఫైనల్, ఫైనల్‌కు చేరినా ఈ మ్యాచ్‌లు కూడా దుబాయ్‌లోనే జరగనున్నాయి. ఇక ఇప్పటికే ఈ ఈవెంట్‌లో పాల్గొనే ఆ దేశ క్రికెట్ బోర్డులు తమ జట్లను సైతం ప్రకటించాయి. ఈ మినీ వరల్డ్‌కప్ కోసం అన్ని దాదాపు అన్ని తమ సన్నాహకాల్లో బీజీబీజీగా ఉన్నాయి. భారత్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతుండగా.. దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు ట్రైసిరీస్‌లో తలపడుతున్నాయి.

**ముహూర్తం ఖరారు..**

కాగా మెగా టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లేందుకు ముహర్తం ఖారారైంది. ఫిబ్రవరి 15న రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా దుబాయ్‌కు పయనం కానుంది. భారత జట్టు ప్రస్తుతం మూడు వన్డేల ద్వైపాక్షిక సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడుతోంది. ఇప్పటికే రెండు వన్డేల ముగియగా.. ఆఖరి వన్డే బుధవారం(ఫిబ్రవరి 12) జరగనుంది. ఆ తర్వాత రెండు రోజులు విశ్రాంతి తీసుకుని ఈ మెగా టోర్నీలో పాల్గొనేందుకు రోహిత్ సేన వెళ్లనుంది.

అదేవిధంగా స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం.. భారత జట్టు ఎటువంటి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడకుండానే నేరుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.సాధారణంగా ప్రతీ ఐసీసీ ఈవెంట్‌కు ముందు ఆయా జట్లు కనీసం ఒక ప్రా?క్టీస్ మ్యాచ్ అయినా ఆడుతాయి. తొలుత భారత్ కూడా యూఏఈ లేదా బంగ్లాదేశ్‌తో ఓ వార్మాప్ మ్యాచ్ ఆడనున్నట్లు వార్తలు వినిపించాయి. కానీ జట్ల బీజీ షెడ్యూల్ కారణంగా వార్మాప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఐసీసీకి వీలుపడలేదు. ఇక ఈ మెగా టోర్నీలో భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న దాయాది పాకిస్తాన్‌తో టీమిండియా అమీతుమీ తెల్చుకోనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్ష్‌దీప్ సింగ్

## స్పోర్ట్స్

### సౌతాఫ్రికాతో మ్యాచ్.. కేన్ మామ సూపర్ సెంచరీ!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు పాకిస్తాన్ వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా, పాక్ మధ్య ముక్కోణపు వన్డే సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా సోమవారం రెండో మ్యాచ్‌లో లహెూర్ వేదికగా న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విలియమ్సన్ టీ20 తరహాలో తన ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కేన్ క్రీజులోకి వచ్చినప్పటి నుంచే తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించాడు. ఈ క్రమంలో కేవలం 72 బంతుల్లోనే తన 14వ వన్డే సెంచరీని కేన్ మామ అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు 11 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. అంతేకాకుండా 305 పరుగుల లక్ష్య చేధనలో డెవాన్ కాన్వేతో కలిసి 187 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని విలియమ్సన్ నెలకొల్పాడు. ప్రస్తుతం కేన్ 103 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. బ్లాక్ క్యాప్స్ విజయానికి 85 బంతుల్లో 68 పరుగులు కావాలి. ఈ మ్యాచ్‌లో సెంచరీతో మెరిసిన విలియమ్సన్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ రికార్డును విలియమ్సన్ సమం చేశాడు. ఏబీడీ తన కెరీర్‌లో 420 మ్యాచ్‌లు ఆడి 47 సెంచరీలు నమోదు చేయగా.. విలియమ్సన్ కూడా ఇప్పటివరకు 47 శతకాలు నమోదు చేశాడు. కేన్ మరో సెంచరీ సాధిస్తే డివిలియర్స్‌ను అధిగమిస్తాడు. అదే విధంగా విదేశీ గడ్డపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన రెండో న్యూజిలాండ్ ప్లేయర్‌గా కేన్ నిలిచాడు. విలియమ్సన్ ఇప్పటివరకు విదేశాల్లో 6 వన్డే సెంచరీలు చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మార్టిన్ గప్టిల్(7) ఉన్నాడు. ఇక ఓవరాల్‌గా కివీస్ తరపున అత్యధిక వన్డే సెంచరీలు జాబితాలో విలియమ్సన్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ లిస్ట్‌లో కివీ దిగ్గజం రాస్ టేలర్(21) ఉన్నాడు.

# ప్రేమ పెళ్లి.. ఆ ఒక్కటే వెలితిగా ఉంది.. అందుకే సినిమాలకు బ్రేక్ ఇచ్చా!



పద్మప్రియ ఒకప్పుడు మలయాళంలో టాప్ హీరోయిన్. తెలుగులో శీను వాసంతి లక్ష్మి అందరి బంధువయ, పటేల్ సర్ చిత్రాల్లోనూ నటించింది. ఈమె తన చిరకాల మిత్రుడు జాస్మిన్ షాను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లై రెండు దశాబ్దాలవుతున్నా వీరికి ఇంతవరకు సంతానం లేదు. ఆ ఒక్క ముచ్చట కూడా తీరిపోయుంటే తన జీవితం మరింత సంతోషమయమై ఉండేదంటోంది పద్మప్రియ. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో ఎన్నో ముచ్చట్లను పంచుకుంది. పద్మప్రియ మాట్లాడుతూ.. ఎన్నో సినిమాలు చేయాలనుకున్నాను. కానీ అదే సమయంలో బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నటిగా నా ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ చేసినప్పటికీ మంచి అవకాశాలు అంత త్వరగా వచ్చేవి కావు. అందుకే బ్రేక్ తీసుకున్నాను. అంతేకాదు.. ముప్పై దాటిందంటే హీరోయిన్లు కనుమరుగవుతూ ఉంటారు. అందుకే నా అంతట నేనే సైడ్ అయిపోయా! అయినా ఇలాంటి బ్రేక్స్ తీసుకోవడం యాక్టర్స్‌కు అవసరం అని నా అభిప్రాయం. ఇప్పుడైతే నాకు పిల్లలు కావాలనుంది. అమ్మ అని పిలిపించుకోవాలని ఆశగా ఉంది. ఒకప్పుడు పెళ్లే వద్దనుకున్నాను.. కానీ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాను. సినీ ఇండస్ట్రీలోకి రాకూడదనుకున్నాను.. కానీ వచ్చాను. బ్రేక్ తీసుకున్నప్పుడు కూడా మళ్లీ సినిమాలు చేయొద్దనుకున్నాను కానీ చేశాను. అందుకే జీవితం ఎప్పుడు? ఎలా? ఎటువైపు మలుపు తిరుగుతుందో మనం చెప్పలేం అంటోంది పద్మప్రియ. ఈమె అమృతం, కరుత పక్షికల్, మిరుగం, పళస్సి రాజాచ తమాషు, ఒరు తెక్కన్ తల్లు కేస్ వంటి మలయాళ చిత్రాలతో పాటు తంగ మీన్‌కల్, క్రాస్‌రోడ్ వంటి తమిళ సినిమాల్లోనూ యాక్ట్ చేసింది. 2014లో జాస్మిన్ షాను పెళ్లాడింది.



# నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?


ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్–2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్–2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

# మెగా అభిమానులకు అల్లు అరవింద్ క్షమాపణలు..

## చరణ్‌ను తక్కువ చేసి..!



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మెగా అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. రామ్‌చరణ్ ను చులకన చేసి మాట్లాడలేదని, తన మాటల్ని తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్ చేస్తున్నారని వాపోయాడు. సోమవారం జరిగిన తండేల్ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఈ మధ్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో నేను రామ్‌చరణ్ స్థాయి తగ్గించానని ట్రోల్ చేశారు. కానీ నేను దిల్ రాజుగారి పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాను. దిల్ రాజు ఒక్క వారం రోజుల్లోనే కష్టాలు, నష్టాలు, ఇన్‌కమ్ ట్యాక్సులు అన్నీ అనుభవించారన్నాను. ఇది ఉద్దేశపూర్వకంగా అనలేదు. అయినా దానికి కొందరు మెగా అభిమానులు ఫీలైపోయి నన్ను ట్రోల్ చేశారు. చరణ్ నాకున్న ఏకైక మేనల్లుడు. తను నాకు కొడుకులాంటోడు. నేను చరణ్‌కు ఏకైక మేనమామను. ఉద్దేశపూర్వకంగా నేను ఏదీ అనలేదు. మీ మనోభావాలు దెబ్బతినుంటే క్షమించండి. ఇక్కడితో ఆ విషయాన్ని వదిలేయండి అని అల్లు అరవింద్ కోరారు.



# లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు

అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

# నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ లైలా. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్.. ఈసారి లైలాగా ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నాడు విశ్వక్ సేన్. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. లైలా సినిమాను బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. దానికి కారణం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్.. సినిమా మొదలయ్యేటప్పుడు 150గొర్రెలు ఉన్నాయి. సినిమా చివరికి 11 గొర్రెలు అయ్యాయి అంటూ పృథ్వీ చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారాన్ని రేపాయి. దాంతో సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీని పై హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు క్లారిటీ ఇచ్చారు . ఈ మేరకు ఓ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. దాంట్లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఆ పలాన వ్యక్తి స్టేజి మీద ఏం మాట్లాడుతాడు అనేది మేము ఎలా కంట్రోల్ చేయగలుగుతాం. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతున్నప్పుడు నేను, నిర్మాత సాహు గారు చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకి వెళ్ళాము. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే సోషల్ మీడియా అంతా బాయ్ కాట్ లైలా అని కనిపించింది. మ్యాటర్ ఏంటి అని ఆరా తీస్తే అప్పుడు విషయం మాకు అర్థమైంది. ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము అక్కడే ఉంటే కచ్చితంగా ఆపేవాళ్ళం లేదంటే అక్కడే క్షమాపణ చెప్పే వాళ్ళము. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి చదువు సంస్కారం నేను నేర్పియలేను కదా. స్టేజ్ మీద మాట్లాడిన ఆ వ్యక్తి అనుభవం అంతా వయసు లేదు నాకు. ఆయన అలా ఎందుకు మాట్లాడారు అనేది మాకు తెలియదు. సినిమాలో నటించాడు కాబట్టి స్టేజి మీదకి పిలిచి మాట్లాడమని చెప్పాము అంతేకానీ ఆయన ఏం మాట్లాడుతాడు అనేది మేము కంట్రోల్ చేయలేము. ఎవరో ఒకరు చేసిన తప్పుకు మా సినిమాను బలి చేయొద్దు అని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడానికి మీడియా ముందుకు వచ్చాము.. సినిమాలో ఎన్ని గొర్రెలు ఉంటాయో.. చివరకు వచ్చేసరికి కూడా అన్ని గొర్రెలు మాత్రమే ఉంటాయి. మా సినిమా ఈవెంట్ లో జరిగింది కాబట్టి నేను సారీ చెప్తున్నాను. దయచేసి మా సినిమాను చంపేయకండి. మాది సినిమా ఈవెంట్ రాజకీయాలు మాట్లాడకూడదు.. కానీ అనుకోకుండా అలా జరిగింది. నాకు రాజకీయాలు మాట్లాడేంత అనుభవం కూడా లేదు. ఆయన మాట్లాడేటప్పుడు నేను ఎదురుగా ఉన్నానని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా.. అని విశ్వక్ సేన్ అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com